303190

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 303

విజయవాడ, గురువారం 6-2-1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

నమ్మకమైన బంగారం, వజ్రములు నగలకు LKS జ్వాయలర్సు
ఫోన్: 32775
టెలిగ్రామ్: GOLDHOUSE
203, N.S.C. బోస్ రోడ్డు, మద్రాసు-1.

100% టెరికాట్ సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

బెల్లంపల్లి సమీపాన రామకృష్ణపురంలో పోలీసు కాల్పులు

మొత్తంఆరుగురికిగాయాలు

ఒక అధికారి ఇంటిపై దాడి, దోపిడీ ఫలితం: శ్రీశైలం, మిర్యాలగుడాలలో ప్రశాంత పరిస్థితి: ఎమ్. టి. రాజు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 5 :

ఆదిలాబాద్ జిల్లాలో బెల్లంపల్లికి 25 మైళ్లి దూరంలో వున్న రామకృష్ణపురం వద్ద నిన్న మధ్యాహ్నం దౌర్జన్యానికి దిగిన ఒక ప్రజాసమూహంపై పోలీసులు కాల్పులు జరుపగా ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారు.

ఇక్కడకు అందిన అధికారవర్గాల సమాచారం ప్రకారం కొందరు అల్లరిగుంపులు నిన్న ఒక ఉన్నతోద్యోగి భవనంపైకి దాడి జరిపినప్పుడు పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

కొద్ది రోజులుగా ఇక్కడి గనులలో పని చేస్తున్న రెండు ప్రాంతాల కార్మికుల మధ్య ఉద్రిక్తపూరితమైన వాతావరణంఏర్పడివున్నట్టు తెలియ వచ్చింది.

నిన్న మధ్యాహ్నం ఒక ప్రాంతం కార్మికులు, మరొక ప్రాంతం కార్మికులపై దాడి చేసిన సందర్భంగా పోలీసులు కాల్పులు జరిపారని, హైదరాబాద్‌లోని సింగరేణిగనుల సంస్థ కార్యాలయానికి టెలిఫోన్‌ద్వారా సర్వమానం చేరింది.

రామకృష్ణపురంలో నిన్న జరిగిన సంఘటనపై పునర్విచారించుకుని పిల్లింపల్లి ప్రాంతంలోని కొన్ని గనులకు కార్మికులు నేడు పని లోకి రాలేదు కూడా సమాచారం చేరింది.

పోలీసు కాల్పులతో సంబంధం కార్మికులు జరిపిన రాళ్ల దాడిలో ఇద్దరు పోలీసులు గాయపడినారని ఇవ్వాళ మధ్యాహ్నం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. టి. రాజు పత్రికా ప్రతినిధులకు తెలిపినారు.

గనుల కార్మికసంఘం ప్రతినిధుల కొందరు దాదాపు 600 మంది కార్మికులను తీసుకుని రామకృష్ణపురం గనుల అసిస్టెంట్ మేనేజర్ ఇంటికి శాంతిగా వెళ్లారని ఆయనన్నారు.

ప్రస్తుతం ఆయన ఇంటిలో లేరు. పూర్తి గుంపులో నుంచి కొందరు వ్యక్తులు ఇంటిలోకి చొరబడి లాంటీ దీపం ప్రారంభించారని. ఇంట్లో వున్న ఒక వ్యక్తిని పట్టుకొని కొట్టి [illegible] యత్నం [illegible] చేస్తున్నారని శ్రీ రాజు తెలియజేశారు.

పోలీసులు వచ్చి, తమ్మల్ని [illegible] వెళ్లిపోవలసిందిగా కోరగా, వాళ్లు రాళ్లు విసరడం మొదలు పెట్టారు. వెంటనే లాఠీఛార్జి, తద్వారాయువు ప్రయోగం జరిగా లాభం లేకపోయింది. చివరకు పోలీసులు కాల్పులు జరిపారు.

[illegible] పురానికి వెంటనే ఒక ఇన్‌స్పెక్టర్ మరియు పోలీసు దళాన్ని హైదరాబాదు నుంచి పంపించడం జరిగిందని ప్రధాన కార్యదర్శి చెప్పారు.

గోదావరిఖని సంఘటన: 83 మంది అరెస్టు

గోదావరిఖని పోలీసుల కాల్పుల జరుపగలని వచ్చిన సమాచారం నేపథ్యంలో ఇంకొకవైపు 83 మంది కార్మికులు అరెస్టు చేయడం జరిగిందని శ్రీ ఎమ్. టి. రాజు చెప్పారు.

రామకృష్ణపురం సంఘటన వినవోయిందని నిన్న, నేడు రామగుండం పరిస్థితి ప్రశాంతంగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

శ్రీశైలంలో పాలకుర్తి సాధారణంగా సాగుతున్నదని, ఇటీవల పోలీసు కాల్పులు జరిపిన సంఘటనల తర్వాత ప్రశాంతవాతావరణం ఏర్పడి చేజారిపోయిందని, దాదాపు 70 శాతం పని వారి పనులలోకి వచ్చారని ఆయన అన్నారు.

గోదావరిఖనివిద్ద లూటీ చేసినట్లు చెప్పబడిన వస్తువులు చాలాభాగం పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఆయన అన్నారు.

మిర్యాలగూడలో పనిచేస్తున్న 27 గురు ఆంధ్రులలో 26 గురు కుటుంబాలు మాచర్లనుంచి మళ్ళీ మిర్యాలగూడా తిరిగి వచ్చాయని. శిబిరాల సంఘటనల అనంతరం వారు భయంవల్ల మాచర్లకు వెళ్ళిపోయారని శ్రీ ఎమ్. టి. రాజు చెప్పారు.

తూర్పు పాక్ గవర్నర్ రాజీనామా

కరాచీ, ఫిబ్రవరి 5: తూర్పుపాకిస్తాన్ గవర్నర్ అబ్దుల్‌మొనెమ్‌ఖాన్ నిన్న తమ పదవికి రాజీనామా చేశారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు.

ఆయన రాజీనామా ఆమోదింపబడిందని ఆయనను సేవీ ఆరేబియాలో తాయుభాగిగా నియమించగలరని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

రెండు కారాక్రితం అల్లర్లు జరిగి, వాటిలో ఇద్దరు మరణించిన మైమెన్‌సింగ్ ఆయన స్వస్థలం.

ప్రతిపక్ష సభ్యులు అధికార పక్ష సభ్యులు జాతీయ మొనెమ్‌ఖాన్‌ను నిశితంగా విమర్శిస్తున్నారు. ఆయన రాజీనామాపట్ల తూర్పుపాకిస్తాన్‌లో ఉద్రిక్తస్థితి తగ్గుతుందని అనుకొంటున్నారు.

నిన్న లాహోర్‌లో పోలీసులకు విద్యార్థులకు మధ్య కొట్లాటలు జరిగాయి. దీనితో నిన్న విద్యార్థులు సార్వత్రిక సమ్మె జరిపారు.

మరో ఉద్యోగి సజీవ దహనానికియత్నం

నల్గొండలో సంఘటన ముగ్గు అరెస్టు

(ప్రత్యేక ప్రతినిధి) ఫిబ్రవరి 5

నల్గొండ నట్టణంలో మరో ఉద్యోగిని సజీవదహనం చేయడానికి నేటి తెల్లవారుజామున ప్రయత్నం జరిగినట్లు ప్రయత్న ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు వెల్లడించారు.

నల్గొండలోని పర్యావరణశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న చంద్రయ్య అనే ఉద్యోగిని ఈ రోజు తెల్లవారుజామున గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు సజీవదహనం చేయాలని ప్రయత్నించారు.

ఈ సందర్భంగా అనుమానితులైన ముగ్గురిని అరెస్టు చేసినట్లు కూడా ప్రధాన కార్యదర్శి చెప్పారు.

ఈ సంఘటన పై శ్రీ రాజు ఇంకా ఇలా చెప్పారు: "నేరస్థులు నక్కద్దా కళ్ళజోళ్ళు పెట్టుకుని, చంద్రయ్య ఇంటికి వెళ్లి ఆయనను (చంద్రయ్యను) బయటికి పిలిచారు. ఈ సంఘటన జరిగిన సమయంలో చంద్రయ్య ద్రాయకు వేసికొనియున్నారు. ఆయన బయటికి రాగానే ఆయనపై నేరస్థులు కిరసనాయిలు పోసి, ఆయన (చంద్రయ్య) బట్టలకు నిప్పు అంటించారు. అంత వెంటనే చంద్రయ్య సమీపంలో గల టెలిఫోన్ బూత్‌కు వెళ్ళి యాంత్రికంగా [illegible] పోలీసులకు తెలియచేశారు. ఇంతలో నేరస్థులు [illegible] చంద్రయ్య ఇంటి [illegible] పారిపోయారు. [illegible] చంద్రయ్య [illegible] ఆస్పత్రిలో చేర్చగా [illegible] ఆయన [illegible] ఆస్పత్రిలో [illegible] ఆయన [illegible] ఆయన [illegible] ఆయన

దక్షిణ మధ్య రైల్వే
నోటీసు

బిట్రగుంట, ఒంగోలు, తెనాలి, విజయవాడ, నిడదవోలు, రాజమండ్రి, పామర్రు-కోట, పబ్లిక్ డిపార్ట్మెంటల్ కాటరింగ్ యూనిట్లద్వారా ఐస్ క్రీమ్ విక్రయించుటకు ప్రఖ్యాతిగాంచిన ఐస్ క్రీమ్ తయారిదార్లనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. షరతులు, నిబంధనలు, తెల్పించగల గరిష్ఠ డిస్కౌంటు, డీప్ ఫ్రీజర్లు ఎంతమేర పరికరాలు తెలియపర్చవలెను.

2. ఏలూరు, గుంటూరు స్టేషన్లవద్ద గూడ ఐస్ క్రీమ్ విక్రయించుటకుదరఖాస్తులు కోరబడుచున్నవి. అడ్మినిస్ట్రేషన్ మానేజర్ ప్రాంతములో తమ స్వంత స్టాలును నెలకొల్పి సంవత్సరమునకు తెల్పించగల గరిష్ఠ రెట్లనెడ్డు ఫీజును తెలియజరుస్తు దరఖాస్తు చేయవలెను.

(3) 10-2-1969 తేదీలోగా దరఖాస్తులు పంపవలెను.

డివిజనల్ మానేజింగ్ డైరెక్టర్,
డి. మ. రైల్వే,
కమర్షియల్ బ్రాంచి, విజయవాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు
ప్లాంట్ మేనేజరు కార్యాలయము
పాలపాడి ఫ్యాక్టరీ విజయవాడ
చిట్ టెండరు నోటీసు
నెం. 6573/D/69

విజయవాడ, పాలపాడి ఫ్యాక్టరీకి ఒక కిలో నెయ్యి డబ్బాలు పాకింగ్ చేయుటకు కావలసిన కార్డ్ బోర్డు కేసులు సరఫరా చేయుటకు ఆధ్రైజుడు వీలర్లనుంచి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వేర్వేరుగా ఒక్కొక్కటి యిటుమునకు సంబంధించిన టెండరు షెడ్యూల్లు, షరతులు, నిబంధనలు వగైరాలు సేల్సు టాక్సులో సహా రు. 5-15 పైసలు (పదుబూపాయల పది పైసలు పైసలు మాత్రము) ను చెల్లించి ఈ క్రింది సంతకపుదారునుంచి పొందవచ్చును. ఈ డబ్బును నగదుగా లేక మనియార్డరు ద్వారా చెల్లించవలెను. పోస్టల్ ఆర్డర్లు అంగీకరించరు. టెండరు ఫారములకై పంపే అభ్యర్థనలు వుంచిన కవరు పై భాగమున లేక మనియార్డరు కూపను పీద "కార్డుబోర్డు కేసుల టెండరు ఫారముల నిమిత్తము" అని స్పష్టంగా పేర్కొనవలెను.

(1) టెండరు డాకుమెంట్లు విక్రయము నకు ఆఖరుతేది (ఆఫీసు వేళలో) 14-2-1969
(2) పూర్తిచేసిన టెండరు డాకుమెంట్లు స్వీకరించు ఆఖరుతేది (ఆఫీసు వేళలో) 17-2-1969
(3) టెండర్లు తెరువబడుతేది, సమయము: 18-2-1969 ఉ. 11 గంటలు.

ప్లాంట్ మేనేజర్,
4-2-69 | పాలపాడిఫ్యాక్టరీ, విజయవాడ

ఆచంట గ్రామపంచాయితీ
తేలం మరియు టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా ఆచంట గ్రామ పంచాయితీ తాలూకు (1) గురు, శుక్ర, శని వారపు మార్కెట్టులు, (2) రోజువారి మార్కెట్టులు నందున, (3) బండ్లస్టాండులోను, (4) కమేలాలోను 1969-70 సంవత్సరమునకు రుసుములు వసూలు చేసుకునే హక్కు ఆచంట గ్రామపంచాయితీఆఫీసునందు 21-2-69 తేదీన బహిరంగ వేలం ఉదయం 11 గంటలకు ఆచంట పంచాయితీ కార్యనిర్వాహక అధికారిగారిచే గాని వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని బహిరంగవేలం చేయబడును.

షెడ్యూలు

నెం.	వివరము	చెల్లించవలసిన డిపాజిట్టు
1.	వారపు మార్కెట్టు	రూ. 100
2.	రోజువారీ మార్కెట్టు	రూ. 25
3.	బండ్లస్టాండ్	రూ. 25
4.	కమేలా	రూ. 25

1969-70 సం రములకు చెల్లించవలసిన మైల బండ్లు లాగుటకు మూడు ఎడ్లబండ్లు, తెల్లకిరసనాయిలు, అగ్గిపెట్టెలు, లార్వాసీడ్ ఆయిలు సప్లయి చేయుటకు సిల్లు టెండర్లు ఆదేరోజున ఆ కార్యనిర్వాహక అధికారిగారిచే సాయంత్రం 4-00 గంటలవరకు తీసుకొనబడి సాయంత్రం 4-30 గంటలకు తెరవబడును. టెండరు దాఖలు పరచువారు షెడ్యూలులో నుదహరించిన డిపాజిట్లు చెల్లించవలయును.

షెడ్యూలు

1. వివరం - పంచులుతిత్తెత్తుమరియు మైల బండి లాగుటకు మూడు ఎడ్లబండ్లు సప్లయి చేయుటకు సిల్లు టెండర్లు వలసిన ధరావత్తు రూ 25-00
2. వివరం - వీధిలాంతర్లు వెలిగించుటకు, అగ్గిపెట్టెలు, తెల్లకిరసనాయిలు సప్లయి చేయుటకు కట్టవలసిన ధరావత్తు రూ. 50-00
3. వివరం:— లార్వాసీడ్ ఆయిలు (ఇండియన్ ఆయిలు కంపెనీది) కట్టవలసిన ధరావత్తు రూ50-00
4. వివరం: 1, 2 మరియు 3 నెంబరు షెడ్యూల్ జిన్నర్లు, టాంబులు రేటు 1 కి యివ్వవలయును. కట్టవలసిన ధరావత్తు రూ20-00

(సం) సి సత్యనారాయణ,
ఆచంట, 1-2-69 | కార్యనిర్వాహక అధికారి, గ్రామపంచాయితీ, ఆచంట.

రాష్ట్ర సమైక్యత కాపాడుకోవాలి

ఉభయ ప్రాంతాల ప్రజలకు శ్రీ అన్నదాత మాధవరావు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5: రాష్ట్ర అసెంబ్లీలో జనసంఘ పక్షం నాయకులు శ్రీ అన్నదాత మాధవరావు ఈ క్రింది విధంగా ప్రకటన చేస్తున్నారు:

ఆంధ్ర, తెలంగాణాలమధ్య స్వల్పమైన కుటుంబ సమస్యలవంటివి అవాంఛనీయమైన, అనుచితమైన పరిణామం దాల్చటం గర్హనీయం. ఈ పరిస్థితులు వలన అరాచకం ఏర్పడి తెలంగాణా నుంచి అనేకమంది ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజలు విజయవాడ పారిపోయారు. దీని వలన ప్రజల్లో ధైర్యం సడిసిపోయింది. ఆంధ్రప్రాంతంలో నివసిస్తున్న తెలంగాణా వారిని ఇబ్బందులకు గురి చేయాలనే వూహా యిందు మూలంగా ఏర్పడింది. ఇది కూడా గర్హనీయమైన విషయమే.

విద్యార్థుల పేరుమీద అసంతృప్తి చెందిన రాజకీయవాదులు అరాచకత్వం సంఘ విద్రోహ కార్యకలాపాలు సాగిస్తున్నారు. హింసలు, గృహదహనాలు, లూటీ, స్త్రీలపట్ల అనుచిత ప్రవర్తన, సచివదహనాలు, ప్రభుత్వఆస్తులను నష్టం కలిగించటం మొదలైనవి దుష్కార్యాలు ఇందుమూలంగా జరుగుతున్నవి. ఇట్టి చర్యలవలన న్యాయానికి చట్టానికివున్న అధికత్వతను భంగంచేసినట్టు అవుతున్నదని అట్టి పరిస్థితులను కల్గించేవారు గ్రహించలేక పోతున్నారు. ప్రభుత్వ ఆస్తికినష్టం కలిగిస్తే ఆస్తిని పునరుద్ధరించుటకు ఎంతో మొత్తం కావలసివస్తుంది. ఆర్థికంగా వెనుకబడివున్న మనకు నష్టం ఇంకా హెచ్చుగా వుంటుంది.

ఇట్టి సంఘటనలు మన నాగరికతను చాటేవికావు. మన ఆచరణత్వాన్ని అవి తెలుపుదు చేస్తున్నవి. భవిష్యత్తు తరాలపై ఘోర చర్యలు తీవ్రమైన పరిణామాలను కల్గిస్తాయి. తెలంగాణా నుంచి ఆంధ్రకు వెళ్ళిపోయే ప్రజలను వెళ్ళకనీయకుండ, వారిని పునరుద్ధరించుటకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. అలా జరిగినప్పుడే ప్రజల్లో మనోధైర్యం, సముచితమైన నవనం ఏర్పడేవీలు వుంటుంది. అదే విధంగా ఆంధ్రప్రాంతంలోనివసించే తెలంగాణా వారికి కూడా అనువైన పరిస్థితులను, భద్రతను ప్రభుత్వం కల్గించాలి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచీ రెండు ప్రాంతాల హక్కులనుగురించి వ్యవహరించడంలో ప్రభుత్వం శ్రద్ధతీసుకోవలసింది. కాని నిర్లక్ష్యం చేయటం వలన భావనైక్యతకు బదులు, విచ్ఛిన్నధోరణి వ్యాపించింది. పరస్పరం అనుమానాలను, ద్వేషాలు పెచ్చుపెరిగినై. రెండు ప్రాంతాలలోని ప్రజలు తమ చర్యల పరిణామాలు ఎలా ఉంటాయో ప్రశాంతంగా ఆలోచించాలి. అరాచకత్వాన్ని అంతమొందించి చట్టం ఆధిక్యతను గౌరవించటం నేర్చుకోవాలి. సమన్వయను సంప్రతింపులద్వారాను, విజ్ఞప్తులు చేయడం ద్వారాను పరిష్కరించుకోవాలి.

అఖిలపక్ష సమావేశంలో జరిగిన ఒప్పందాన్ని అమలుచేసి చూపేందుకు తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రస్తుత సంఘటనలవంటివి ఇంకా కొనసాగించే పక్షంలో తెలంగాణా నుంచి ఆంధ్ర వేరుపడిపోవటం తప్పనిసరి అయ్యే అవకాశం వుంది. దానివలన సువిశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాతలైన వృద్ధి నాయకుల ఆశయం భంగం చేసినట్టు అవుతుంది.

అందుకని తెలంగాణా నాయకులకు ఆంధ్రప్రాంతం సోదరులకు ఉభయ ప్రాంతాల మధ్య ఐక్యతను సాధించే విధంగా వర్తించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ కీర్తిప్రతిష్ఠలను కాపాడేందుకు ఎటువంటి పరిస్థితులలో తగిన సహనభావం ప్రదర్శించాలని ఆంధ్రప్రాంత సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

తెలంగాణాలో నివసించే ఆంధ్రులపై జరిగిన అత్యాచారాలపై న్యాయ దర్యాప్తు జరిపించాలని (ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణా నుంచి తరిమివేయబడిన వారికి నష్టపరిహారం చెల్లించాలనికూడా కోరుతున్నాను అని శ్రీ అన్నదాత మాధవరావు తన ప్రకటనలో పేర్కొన్నారు

శాసనసభ్యుడు కె. మునిస్వామి విజ్ఞప్తి

నూళ్ళూరుపేట, ఫిబ్రవరి 5: "తెలంగాణాలో తెలుగు మాట్లాడేవారు, ఆంధ్రలో తెలుగు మాట్లాడేవారు. అందరూ తెలుగు తల్లి ముద్దుబిడ్డలే. అన్ని ప్రాంతాలు అన్ని రంగాలలో వృద్ధి చెందాలి. అందరూ ఆనందించేలా సాంఘిక, రాజకీయ, ఆర్థిక విషయాలలో పురోభివృద్ధికి పరస్పరం తోడ్పడి పరాయివారికి ఆదర్శంతంగా అన్నదమ్ముల వలె మెలగడం ఉభయులకు శ్రేయోదాయకం సంకుచిత భావాలకు స్వస్తిచెప్పి విశాలవృద్ధి యాలలో ముందుకు నడవండి తెలుగు లక్ష్మి దీవిస్తుంది. భారతాంబ ఆదరిస్తుంది" అని శాసన సభ్యులు డాక్టర్ కటారి మునిస్వామి విజ్ఞప్తి చేస్తున్నారు.

శాంతియుతంగా ఆందోళన

పిఠాపురంలో విజ్ఞప్తి

పిఠాపురం, ఫిబ్రవరి 5: తెలంగాణా ప్రత్యేక్యత కల్పించుటకు తెలంగాణాలో వున్న ఆంధ్రుల హక్కుల సంరక్షణ కోసం పిఠాపురం విద్యార్థులు పట్టణ ప్రజలు కలిసి శాసన సభ్యులు శ్రీ యాళ్ళ సూర్య నారాయణమూర్తి అధ్యక్షతను ఈ రోజు యిచ్చట సమావేశమైనారు. శ్రీ డి. మాధవరావు, బాలాజీదాసు, దుప్పులూరి సుబ్బారావు వాడేపు హనుమంతరావు మొదలగువారు మాట్లాడుతూ తెలంగాణాలో జరుగుతున్న టపుర్జన్య చర్యలకు బాధ్యులైనవారిని ప్రభుత్వము శిక్షించవలెననియు, ఆంధ్రలో జరుగుతున్న ఆందోళన శాంతియుతముగా జరుగవలెననియు కోరుచూ విద్యార్థులను విజ్ఞప్తి చేశారు.

శాసన సభ్యులు శ్రీ యూళ్ళ సూర్యనారాయణమూర్తి ఆంధ్ర, తెలంగాణా విభేదముల కారణములు వివరిస్తూ తెలియజేస్తూ ఆంధ్రుల హక్కులను కాపాడుటకు, శాసన సభలో నారితో పాటు ఆంధ్ర శాసనసభ్యులు 200 మంది తగు కృషి చేయగలవన్నారు. తెలంగాణాలో గూండా చర్యలకు గురై మరణించిన సత్యేయరు రిరగావార్యులు మొదలగు వారి ఆత్మశాంతికి ప్రార్థనలు సల్పారు.

తెలంగాణా ప్రత్యేక రక్షణల విషయంలో యిటీల అఖిలపక్ష నాయకులు జారీ చేసిన ప్రకటనలోని ప్రాథమిక హక్కులకు భంగము కలిగించే సూచనలు ఉపసంహరించుకోవాలని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తెలంగాణాలోని ఆంధ్ర ప్రాంతము వారికి ప్రాణరక్షణ కల్పించాలని తీర్మానించారు.

తెలంగాణా ప్రాంతములో ఉద్యోగము చేస్తున్న ఆంధ్ర ప్రాంతము వారిని తొలగించి రాదన్నారు. తెలంగాణప్రాంతములో ఏఉద్యోగం ఖాళీగా ఉన్నదో, దానిని వారికే వృథాగా ఖాళీగా ఉంచండి ఉద్యోగ అర్హతలు కలిగిన రాష్ట్రములో ఏ ప్రాంతమునకు చెందిన వారికైనను, ఉద్యోగము యివ్వవలెనన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యసంస్థలన్నియుఅర్హత కలిగినవారు, ఏ ప్రాంతమునకు చెందినవారైనా ప్రవేశము కలిగించవలెనన్నారు.

నర్సాపురం న్యాయవాదుల నిరసన

నరసాపురం, ఫిబ్రవరి 5: నరసాపురం బార్ అసోసియేషన్ శ్రీ వైకుంఠేశ్వరరావు అధ్యక్షతను సమావేశమయి తెలంగాణాలో ఆంధ్రులపై జరుగుతున్న అన్యాయాలను ఖండిస్తూ తెలంగాణాలో వున్న ఆంధ్రుల ఆస్తులను, ప్రాణాలను సంరక్షించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. తెలంగాణాను ప్రత్యేకించరాదని విశాలాంధ్రనే ఉండాలని మరొక తీర్మానం చేశారు. తెలంగాణ దివర్జి న్యాయకు గురి అయిన ఆంధ్ర కుటుంబాలకు తమ సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.

గుడివాడలో న్యాయవాదుల నిరసన: కోర్టులకుగైర్‌హాజర్

గుడివాడ, ఫిబ్రవరి 5: తెలంగాణాలోని ఆంధ్రుల ధన, మాన, ప్రాణ రక్షణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విఫలమయినందుకు తమనిరసన, ఆందోళన తెలుపుటకుగాను గుడివాడ న్యాయవాద సంఘ సభ్యులు నిన్న మునసిఫ్, సబ్‌కోర్టులకు హాజరుకాలేదు.

రామచంద్రపురంలో హర్తాళ్

రామచంద్రపురం, ఫిబ్రవరి 5: స్థానిక విద్యార్థి నాయకులు విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇక్కడ పూర్తి హర్తాల్ జరిగింది. అన్ని దుకాణాలు, కాఫీ హోటళ్లు, సినిమాలు మూసివేశారు. కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘోర్మీ విధానాన్ని వ్యతిరేకిస్తూ పట్టణ వీధులలో (బ్రహ్మానందరెడ్డి బొమ్మను వూరేగించి బజారు సెంటరులో బొమ్మను దగ్ధంచేశారు. సుమారు వేయి మంది విద్యార్థులు పెద్ద వూరేగింపు శాంతియుతముగా జరిపారు.

సందిమలో హర్తాళ్

సందిగామ, ఫిబ్రవరి 5: సందిగామలో పోలీసువారు అక్రమంగా చేసిన అరెస్టులకు నిరసనగా 3వ తేదీన సంపూర్ణహర్తాల్ జరిగింది. అరెస్టుచేసిన 11 వందిని పోలీసు వారు. కోర్టులో హాజరు పరచగా సందిగామ మున్సిఫ్‌జుడిషియల్‌మాజిస్ట్రేట్‌వారినిజామీను మీద విడుదల చేశారు.

సందిగామ పట్టణ జనసంఘ కార్యవర్గ అత్యవసర సమావేశం శ్రీ యడవల్లి రామనరసింహారావు అధ్యక్షతన జరిపి, ఉద్యమంలో ఎట్టి సంబంధంలేని అమాయకులను అక్రమంగా అరెస్టు చేసినందుకు తీవ్రనిరసనను తెలియ జేశారు.

కరీంనగర్, గోదావరి ఖనిల్లో పరిస్థితి మెరుగుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 5. జిల్లాకలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు సమావేశంలో అన్ని రాజకీయపక్షాలతో నిర్వహించిన శాంతిసంప్రదింపులు చేసిన ప్రయత్నాలు కరీంనగర్, గోదావరిఖనిలో పరిస్థితి మెరుగుపడిందని, దాదాపు సామాన్యం పరిస్థితికి వస్తున్నదని కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ టి. హయగ్రీవాచారి చెప్పారు.

అమలాపురంలో ప్రశాంతంగా సమ్మె

అమలాపురం, ఫిబ్రవరి 5— అమలాపురంలో సమ్మె పరిస్థితి ప్రశాంతంగా ఉంది. పౌర్తసేట విద్యార్థులు అమలాపురములోనికి అమలాపురం రాజమండ్రి, రాజమండ్రి-అమలాపురం, కాకినాడ-అమలాపురం బస్సులు నిలుపు చేశారు. ఆర్. టి. సి. బస్సులు అమలాపురం చేరేవి. వాటిని రావులపాలెం వద్ద నిలుపుదల చేశారు. ఉదయం ఇచ్చాపురం నుంచి వస్తున్న తపాలా రాలేదు. (స్టా. వి)

పై ఫోటో—ఫోటోలు సోటీలు గెలుచుకొనినవారికి ఈ నెల 4వ తేదీన మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన సమావేశంలో బహుమతి ప్రదానం చేశారు.

అన్ని వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమం

జాతీయ సమైకతా సాధనకు ప్రథమ కర్తవ్యం అని ఉప రాష్ట్రపతి గిరి వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 5:

అందరి కష్టాలను తొలగించే విధంగా ఆర్థిక పరిణామం తీసుకుని రావడమే జాతీయ సమైక్యతా సాధనకు ప్రథమ కర్తవ్యమని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు పేర్కొన్నారు

జాతీయ తత్వం సోదరభావంపై ఆధారపడి వున్నదని, అన్ని వర్గాలు పంచుకొన్న ఆర్థిక సంక్షేమమే జాతీయ తత్వానికి పునాది అని ఆయన అన్నారు.

డాక్టర్ కె. ఎం. మున్షి 82 వ జయంతి ఉత్సవ సభకు శ్రీ గిరి అధ్యక్షత వహించారు. దేశంలో క్షుద్బాధ వ్యాపితమై వున్నప్పుడు జాతీయ సమైక్యత, జాతీయ తత్వం నెలకొనగలదని ఆశించడం వర్జనీయని, ఆహారం, ఎనతి, ఉద్యోగావకాశాలు లేని ప్రజలు పరిస్థితుల ఒత్తిడులకు, విపరీత ప్రభావాలకులోనుకావడం తప్పనిసరి అని ఆయన అన్నారు. ఈ సందర్భంలో కడుపు నిండని ప్రజలను దేవుని స్మరించమనిగాని, ఎక్కువతో వుండమనిగాని తాను బోధించనని, ఒకసారి గాంధిజీ అన్న మాటలను శ్రీ గిరి ప్రస్తావించారు.

భిన్న భాషలు, భిన్న మతాలతో కూడుకొనివున్నప్పటికీ భారతీయ సంస్కృతి సమైక్యత సమన్వయమైన అంశమని ఆయనచెప్పారు.

భారత్ నేడు తన లక్ష్య సాధన మార్గంలో వున్నదని, దేశ భవిష్యత్తుకు బూపాళాలు దిద్దడంలో పౌరులంతా (ప్రధానమైన పాత్ర నిర్వహించవలసివున్నదని ఉప రాష్ట్రపతి అన్నారు. మన ప్రజాస్వామ్యం సుస్థిరమైనదనుటలపై నిలబడాలని, ఇందుకుగాను ప్రజలంతా క్రమశిక్షణతో, ఆకుటింత దీక్షతో వ్యవహరించాలని ఆయన కోరారు.

నైతిక, ఆధ్యాత్మిక పునరుజ్జీవనం ప్రపంచ శ్రేయస్సుకు ప్రధాన అంశమని, వివిధ దేశాల మధ్య సహకారం అంటే ఒకరి అలవాట్లు, ఆదర్శాల పట్ల మరొకరికి రాజకీయంగా అవగాహన కలిగి వుండడం మాత్రమే కాదని, మానవ వ్యక్తిత్వానికి సంబంధించిన మహోన్నత లక్ష్యసాధనకు ప్రజానీకం చొరవ తీసుకోవడంపై ఇది ఆధారపడి వుందని ఆయన వివరించారు.

అతివాద పార్టీకి ఎం ఎల్.ఎ. రాజీనామా

కేరళలో సంఘటన

కొచ్చిన్, ఫిబ్రవరి 5: అతివాద కమ్యూనిస్టుపార్టీలో తమకుగల సంబంధాలను తెంచుకుంటున్నట్టు శాసనసభ్యుడు శ్రీ కె. ఎస్. నాయర్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

తాను యునైటెడ్ ఫ్రంట్‌లో ఇండిపెండెంట్ సభ్యునిగా ఉండదలిచానని, యీ విషయాన్ని కేరళ శాసనసభాపతికి తెలిపానని ఆయన చెప్పారు. ఈయన 1967 లో తిరువూర్‌నుంచి ఎన్నికయ్యారు. ఈయన 28 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యులు.

ఈయన రాజీనామావల్ల అసెంబ్లీలో అతివాదపార్టీబలం 54 నుంచి 49కి తగ్గింది. ఈ పార్టీకి రాజీనామా అన్నిన ఇతరసభ్యులు శ్రీ కె. సి. ఆర్. గోపాలన్, శ్రీ కె. కె. అచ్చన్, మరో సభ్యుడు శ్రీ కుట్టికృష్ణన్, మాస్టర్ పరామర్శించారు. శ్రీ కోసల రామదాస్ ఆసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

పార్టీ చేస్తున్న ఆస్తులను, పరిపాలనలో పార్టీ పెడికొలియున్న అవసరాలకోసం ఇయన పెట్టుడబడే తాను రాజీనామా చేయాలని కోరినట్టు శ్రీ నాయర్ చెప్పారు.

తెనాలిలో అఖిల పక్ష సమావేశం

తెనాలి, ఫిబ్రవరి 5: తెనాలి రిపబ్లిక్ డే జనవరి 26 న శాసన సభ సభ్యులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, తెనాలి మరియు రేపల్లె పురపాలక సంఘాధ్యక్షులు, డివిజనలోని పంచాయితీ సమితుల అధ్యక్షులు, పురప్రముఖులు మరియు విద్యావేత్తలు తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసులో (శ్రీ ఐ. నరసింహారావు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు అధ్యక్షతన, ప్రముఖం విద్యార్థులు జరుపుకున్న ఆందోళన విషయమును చర్చించుటకు సమావేశమైనారు.

అఖిలపక్ష సమావేశపు నిర్ణయాలు, వాటి అమలువల్ల ఆంధ్రప్రాంత ప్రజలలో ముఖ్యముగా విద్యార్థి, యువజన లోకంలో (ప్రజ్వరిల్లిన, భయాందోళన, వివారణకు, ఆనవలమగుచో తిరిగి రాష్ట్ర స్థాయిలో, రాష్ట్రంలోని పెద్దల, ఉభయ ప్రాంతముల విద్యార్థి నాయకుల, ప్రభుత్వోద్యోగుల సంఘ నాయకుల తదితరుల సమావేశం పిలువవలసినదిగా ముఖ్య మంత్రిని కోరుటకు గుంటూరు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు నిర్ణయం తీసుకొని యున్నందున ప్రస్తుత ఆందోళనను విరమింపవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

మన ప్రాంతంలో జరుగుచున్న ఆందోళనకార్యక్రమం క్రమంతప్పి అశాంతి పూరితం అయితే నష్టపోయేది, ఇబ్బంది పొందునది మనమేనని సత్యాన్ని గుర్తించి ప్రజానీకమంతా శాంతి నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.

పై సమావేశంలో ఈ క్రింది వారు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియ పరచినారు. శాసనసభ్యులు శ్రీ యడపాటి వెంకటరావు (స్వతంత్ర పార్టీ) నన్నపనేని వెంకటరావు (వి. ఎస్. ఆర్. కాలేజి సెక్రటరీ) పుతుంబాక శ్రీరాములు (సం. జి. భారత సేవక్ సమాజం) యం. సీతారామయ్య (రేపల్లె మునిసిపల్ చైర్మన్) బండ్ల పుల్లయ్య (తెనాలి మునిసిపల్ చైర్మన్) శాసన మండలి సభ్యులు శ్రీ కె. లోకయ్య, గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి అంబా జగన్మోహనరావు, మామిడి కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు నిళ్ళంకర సుబ్బారావు, ఎల్. ముక్తేశ్వరరావు, టి. రామాచారి (జన సంఘం) ఎస్. ఎస్. ఆర్. శర్మ, సూర్యదేవర పిల్లిభార్గున రావు, వెలనోలు చిత్తరంజన్ విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షులు మొదలగు వారు.

మద్యనిషేధం

హైదరాబాద్‌వాసుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: హైదరాబాద్‌లోని ఆశోక్‌నగర్, పరిసర ప్రాంతాల వారు తెలంగాణా ప్రాంతంలో మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. (త్రాగుబోతులు అవమానకరంగా వారికి మద్యపాన నిషేధం కార్యక్రమం అమలుగావాలని యింకను నిరుత్సాహం పొందని (పత్యేకంగా రాత్రివేళలో కోరారు.

డాక్టర్ జి. ఎస్. మేస్కోరు అధ్యక్షతన సమావేశం జరిగింది.

జపాన్ ప్రతినిధులకు వారసన్మానం

గుంటూరు, ఫిబ్రవరి 5: జపాన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం సభ్యులు జనవరి 24 వ తేదీన స్థానిక పురపాలక సంఘం వారు వారసన్మానం జరిపారు. పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ కృష్ణబోయిన హనుమయ్య సాదరసన్మానపత్రం సమర్పిస్తూ, భారతదేశపు ఎత్తుగడ పద్ధతులు దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నించవలసిందిగా జపాన్ ప్రతినిధివర్గానికి విజ్ఞప్తి చేశారు.

జపాన్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ తకేషి ఒకుమురా సన్మానానికి సమాధానమిస్తూ, భారత్‌లోని పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలు సమర్పిస్తూ, భారతదేశపు ఎత్తుగడ పద్ధతులు దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నించవలసిందిగా జపాన్ ప్రతినిధివర్గానికి విజ్ఞప్తి చేశారు.

పార్టీ రహస్యాలు పత్రికలకు వెల్లడి

కాంగ్రెస్ వాదులకు మొరార్జీ హెచ్చరిక

అహ్మదాబాద్, ఫిబ్రవరి 5: పార్టీ రహస్య సమావేశంలో జరిగిన విషయాలను పత్రికల వారికి చెల్లడించే కాంగ్రెస్‌వాదులను ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ తీవ్రంగా విమర్శించారు.

నిన్న గుజరాత్ కాంగ్రెస్ శాసనసభాపార్టీ సభ్యుల సమావేశంలో శ్రీ మొరార్జీ మాట్లాడుతూ, యీ పార్టీ కార్యవర్గ సమావేశానికి పత్రికలవారిని ఆహ్వానించాలా అని అడిగారు లేదు అని సభ్యులు జవాబిచ్చారు. అయితే, తలుపుల వెనుకలోనుంచి, కిటికీలోనుంచి పత్రికలవారు తొంగిచూస్తూ, జాగ్రత్తగా చర్చలను వింటున్నారని ఒక సభ్యుడు ఫిర్యాదు చేశారు.

అంత శ్రీ దేశాయ్ యిలా అన్నారు: "పత్రికలవారిని నిందించకండి. వారికి ఇక్కడి విషయాలు చెప్పడం కొంతమంది కాంగ్రెస్ సభ్యులకు అలవాటు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం, గుజరాత్ కాంగ్రెస్ శాసనసభ పార్టీ సమావేశాల విషయంలో యిలాగే జరిగింది. కాని నేను బొంబాయి మంత్రివర్గంలో ఉన్న కాలంలో యిలా ఎప్పుడూ జరగలేదు. పార్టీ శ్రేయస్సుదృష్ట్యా యిలాంటి పనులను మానవలసినదిగా కాంగ్రెస్ వర్గాలను కోరుతున్నాను.

—:o:—

లోక్‌సభకు పోటీపై పాటిల్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: గుజరాత్‌రాష్ట్రం నుంచి బనస్కాంత లోకసభ నియోజకవర్గం నుంచి పోటీచేయవలసినదిగా తమను మిత్రులు కోరుతున్నారు. కాని తమ అభ్యర్థిత్వాన్ని గురించి తాము అప్పుడే విధిగా ప్రకటించలేమని మాజీ కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

బిల్లాకాంగ్రెస్ సంఘంతో సంప్రదించి ప్రదేశ్ ఎన్నికల సంఘం అభ్యర్థిని నిర్ణయించాలనీ, యీ పి. ఇ. పి. నీఫార్సును కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలించేవరకు తాము వేచి ఉండదలిచామనీ చెప్పారు.

రాజ్యసభ ఎన్నికల ఫిప్రిల్ ఆఖరులో జరగవచ్చు.

కేరళ ప్రభుత్వంపై చైనా విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5. కేరళలోని మార్క్సిస్టు ఆధ్వర్యానగల ప్రభుత్వం విమి చేస్తే, అది చైనా విమర్శకు గురి అవుతోంది.

సెప్టెంబర్ నెలలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల పై కేసులు మరికొన్ని ఉపసంహరించుకొన్నట్లు గత శనివారం విడుదల చేసిన ప్రకటనను కూడా పెకింగ్ రేడియో ప్రస్తావిస్తూ రాష్ట్రప్రభుత్వోద్యోగుల పోరాటాన్ని అణచివేయడానికి నంబూద్రిపాద్ ప్రభుత్వం పైనిక పోలీసులను, మిలిటరీ దుస్తులలో వున్న పోలీసులను పంపిందని ఆరోపించింది.

"నంబూద్రిపాద్ ప్రభుత్వం 21 మాసాలాంత" పై కలకత్తాలోని ఒక ఉగ్రవాద కమ్యూనిస్టు వారపత్రిక ప్రచురించిన వ్యాసాన్ని ఉదహరిస్తూ, ఇది కేరళ రాష్ట్ర ప్రభుత్వం నీచపు వ్యూహాలను అనుసరించిందని విమర్శించింది.

కేరళ ప్రభుత్వం, బంజరు భూముల పంపిణీ (ప్రణాళికను నిర్వహించిందని, కాని భారత రివిజనిస్టులకు ఇంచుమించు అన్నివారికే ఇవి పంచబడ్డాయని, పెద్ద భూస్వాములజోలికి పోవడం జరగలేదు అని వ్యాసంలో పేర్కొన్న విషయాన్ని పెకింగ్ రేడియో ప్రస్తావించింది.

ఉత్తర కేరళలోని మావూర్ రేయాన్ ఫ్యాక్టరీలో గత సంవత్సరం ఆరంభంలో జరిగిన కార్మికుల సమ్మెను గురించి కూడ పెకింగ్ రేడియో ప్రస్తావించింది.

ఈ ఫ

సంగీత కళకు ప్రజా సహకారం

ఏలూరు సభలో పెద్దల విజ్ఞప్తి

ఏలూరు, ఫిబ్రవరి 5: "ప్రభుత్వం సంగీత కళకు యిచ్చుచున్న తోడ్పాటు చాలీచాలని దిగా పరిణమించింది. ఆంధ్రప్రదేశ్‌లో సంగీత కళకు సత్వర ప్రోత్సాహం లభించడం లేదు. ఇది ముక్కుపిండి ప్రజలనుండి రాబట్టవలసి ఉన్నది. ప్రజలు, ప్రభుత్వమూ ఉభయులూ ఈ కళను పోషించడం అవసరము, లేకపోతే ఈ కళ ఆంధ్రదేశం నుండి అంతరించిపోయే ప్రమాదమున్నది. ప్రభుత్వం ప్రజలలో ఈ కళపట్ల ఉత్సాహం కలుగజేసే మార్గాలను అన్వేషించవలసి ఉన్నది." అని ఇక్కడి కళాక్షేత్రం హాలులో ప్రారంభమైన ఏలూరు ప్రజల సంగీతోత్సవాలకు అధ్యక్షత వహించిన ప్రఖ్యాత నాదస్వర విద్వాంసులు షేక్ చినమీర్ సాహెబు అన్నారు. ఈ ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, ఆంధ్రప్రదేశ్ సంగీతసభల సమాఖ్యల వారు నిర్వహిస్తున్నారు. సభలకు స్థానిక త్యాగరాజ గానసభవారు ఆహ్వాన సంఘంగా వుండి అన్ని ఏర్పాట్లు చేశారు. సమావేశానికి రాష్ట్ర సంగీత సభల సమాఖ్య అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీ పి. శ్రీనివాసరావు, శ్రీ ఉప్పులూరి వెంకట కృష్ణశాస్త్రి, ఎడిటర్ మాధవాచార్యులు మొదలైనవారు, పలువురు పుర ప్రముఖులు హాజరయ్యారు.

ప్రారంభంలో సంగీత నాటక అకాడమీ సంగీత సభల సమాఖ్య కార్యదర్శి శ్రీ కంభం మెట్టు వెంకటసుబ్బారావు ప్రముఖులు అతిథులను ఆహ్వానించారు. తరువాత చిరంజీవి కె. వెంకటాచార్యులు ప్రార్థనతో సభ ప్రారంభమైంది.

ఆహ్వాన సంఘం తరపున అధ్యక్షులు శ్రీ శివగోపాల్ యూనాను త్యాగరాజ గానసభ కర్నాటక సంగీతమును ప్రోత్సహించి, ప్రజలలో దానిపట్ల అభిరుచి కల్గించుటకు చేస్తున్న కృషి వివరించారు.

సంగీత నాటక అకాడమీ, సంగీత సభల సమాఖ్యలు తరపున శ్రీ కె. వి. సుబ్బారావు, అతిథులకు, కళాకారులకు స్వాగతం తెలిపారు.

సభను ప్రారంభింపవలసిన మంత్రివర్యులు శ్రీ పోటారామస్వామిగారు రాలేనందున, శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం సభను ప్రారంభిస్తూ ఈ క్రింది విషయాలు తెలిపారు:

ఆధునిక వాగ్గేయకారులు ప్రభావంవలన, మన ప్రాచీన సంగీత సంప్రదాయం చాలా దెబ్బ తిన్నది. దానిని పునరుద్ధరించేందుకు, సంగీత సభలు, అకాడమీవారు చాలా కృషి చేస్తున్నారు. విజయవాడలో శ్రీ శ్రీ కె.వి. సుబ్బారావు రాష్ట్రంలో శ్రీ పసల సూర్యచంద్రరావు చాలా కృషి చేస్తున్నారు. ఈనాడు గాన సభల నిర్వహించడం, గాన కళను పోషించడం కష్టంగా ఉన్నదని దీనికి కారణం ప్రజలలో దీని పట్ల ఆసక్తి తగ్గిపోవడమే. కళాకారుల పోషణ కన్నా, ప్రజలలో దీనిపట్ల అభిరుచి, అభినివేశమూ పెంపొందించడం ముఖ్యం. సంగీతం విషయంలో కూడా అభిరుచి, అలవాటు పడవలసి వస్తుంది. ఆ అలవాటు చేయాలి. వారిని కర్నాటక సంగీతపు రికార్డులు వేయమని కోరవచ్చు. ఫిలిములలో కూడా కర్నాటక సంగీతాన్ని ఎక్కువ ప్రవేశ పెట్టించవచ్చును.

ప్రాథమిక, సెకండరీ పాఠశాలలలో సంగీతానికి స్థానం ఉండాలి. ఇలా జేకపోవడం విడ్డూరకరం. తెలుగు బోధనలో ఉపాధ్యాయులు సమర్థతతో బాగా పద్యము చదువగలిగితే ఆ బోధకుని అందరూ వింటారు. రష్యాలో, అమెరికాలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలలో సంగీతం నిర్బంధ విషయము.

ఉత్సవాల అధ్యక్షులు శ్రీ షేకు చినమీర్ సాహెబ్ తమ అధ్యక్షోపన్యాసంలో దేవస్థానాలు వాటి ఆదాయస్థాయినబట్టి ఉత్తమ నాదస్వర, డోలు విద్వాంసులను ఆస్థాన విద్వాంసులుగా నియమించడం అవసరమన్నారు. రేడియో కేంద్రములవారు కర్నాటక సంగీతానికి ప్రాధాన్యత యివ్వడమేకాక, రికార్డులను ఉపయోగించుట లగ్గించి కళాకారుల ద్వారానే కార్యక్రమాలు ఏర్పాటు చేయవలెను. అన్ని కళాశాలలలోనూ సంగీత విభాగములు ఏర్పాటుచేసి విద్యార్థులలో సంగీత కళాభక్తిని కల్గించవలెను అన్నారు.

ప్రారంభోత్సవ సభలకధ్యక్షత వహించిన శ్రీ పసల సూర్యచంద్రరావు (ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు) ప్రస్తుత దేశంలోఉన్న ఆందోళనవల్ల ఈ సభలిరుదు జరపడం యుక్తం కాకపోయినా పినిదివరకే ఏర్పాటు చేసి నాల్గువైపులనుండి విద్వాంసులను ఆహ్వానించి ఉండడం చేత ఈ కార్యక్రమం కొనసాగించడం అనివార్యం అయిందన్నారు. అకాడమీవారు, సభలవారు, ప్రజానీకానికి శాస్త్రీయ సంగీతం ఏ విధంగా ఆదరించారో అనే విషయాన్ని కృషి చేస్తున్నారు. సంగీతం తమ అంశంలో పాడాలా, వెయ్యిలో పాడాలా అనే వివాదం కూడా అటువంటిదే, సంగీత మిష్టగల ఆనందం భాష పరిధులకు పరిమితమైందనుకోవడం పొరబాటు. ఈ పరిధులకు దాటి ఆనందమీయగలిగినదే సంగీతం. ప్రాంతీయాభిమానాలు ఎంతవరకు ఉండాలంటే, ఇతర ప్రాంతీయులు సాధించిన ఉన్నత స్థాయిని, మనం కూడా సాధించి పొరాదు అనే భావంతో కృషి చేసినపుడే. పాఠశాలలలో సంగీతం ప్రవేశపెట్టవలెనని ప్రభుత్వాన్ని చాలా కాలంగా అడ్డుకున్నాం. గత సంవత్సరం ప్రభుత్వం బర్గా దాలికల పాఠశాలలో ప్రవేశ పెట్టడానికి నిర్ణయించి ప్రతి జిల్లాలో 1, 2 పాఠశాలల్లో సంగీతోపాధ్యాయులను నియమించవలసిందిగా జిల్లాల అధికారులను ఆదేశము లివ్వబడ్డాయి. కాని అవి అమలులోకి వచ్చేలోగానే అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఆ పని నిలిపివేయడం జరిగింది అన్నారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి, త్యాగరాజ గానసభ కార్యదర్శి శ్రీ డి. సి. రమణారావు వందన సమర్పణ చేశారు.

అనంతరం శ్రీమతి బయ్యాకులపల్లి గాయత్రి బృందం సంగీత కచేరీ జరిగింది. శ్రీ కంభంపాటి లక్ష్మీ నారాయణశాస్త్రి వయులినుపై, శ్రీ కొప్పెడి సీతారామ్ మృదంగం వాయించారు. తరువాత శ్రీ షేకు చినమీరువులు, శ్రీ షేకు హుసేన్ సాహెబ్ గార్లు నాదస్వరం వాయించారు. శ్రీ టి. ఎస్. వెంకటేశ్వర్లు, శ్రీ పి. గోవిందరాజన్ గార్లు డోలు వాయించారు. (స్వ. వి.)

జాతీయ పురావస్తు శాల చోరీకేసు

దర్యాప్తుచేసిన ముగ్గురు ఆంధ్ర పోలీసు అధికారులకు బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఇక్కడి జాతీయ పురావస్తు ప్రదర్శనశాలలో జరిగిన చోరీకేసును విజయవంతంగా దర్యాప్తు జరిపి నందుకుగాను ఇద్దరు పౌరులు, 29 మంది పోలీసు అధికారులు సహా 39 మందికి కలిపి 25 వేల రూపాయల నగదు బహుమతిని యిచ్చారు.

బహుమతి పొందినవారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నారుముగ్గురు పోలీసు అధికారులు వున్నారు.

ఈ కేసులో సికింద్రాబాద్‌కు చెందిన యాదగిరి అనే వ్యక్తి కొంతకాలంక్రితం అరెస్టయిన విషయం పాఠకులకు విదితమే.

ప్రకటనలపై పన్ను వసూలు

హైకోర్టు నై ఉత్తర్వు

విజయవాడ, ఫిబ్రవరి 5: ఎడ్వర్‌టైజ్‌మెంట్లపై పన్ను విధించేహక్కు మండలాలకు మున్సిపాలిటీకి లేదని, బందరు సినిమాహాళ్ల తరపున శ్రీ టి. వి. సుబ్బరావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ కోనా రామచంద్రరావు అడ్మిట్టు చేసుకొని, తుది ఉత్తర్వులు జారీచేసే వరకు ఏవిధమైన ఆర్డర్ పై జారీచేయవద్దని ఏ బిల్కలెక్టరుకు ఏ నోటీసులు పంపరాదని స్టే యిచ్చారు. పిటిషనర్ తరపున శ్రీ గరికపాటి భాస్కరరావు వాదించారు.

నర్సారావుపేటలో హడావుడి

నర్సారావుపేట, ఫిబ్రవరి 5: నర్సారావుపేటలో అనిశ్చితమైన పరిస్థితులు, స్టాళ్లు రీలు, కాఫీ, భోజన హోటళ్లు, పందిళ్లు, కిళ్లీ కొట్లతోనూ అన్నిరకాల మొత్తం పూర్తిగా మూసివేశారు. చాలా రైళ్లను కొంతసేపు ఆపివేసారు. ఉద్యోగులు, పొరుగూరివారు నివిధమైన ఆటంకము దొరకక ఇబ్బందికి గురయినవారు. అన్ని విద్యాసంస్థలు మూసివేశారు.

కరీంనగర్ జిల్లాలో రు. 2 కోట్ల పొగాకు

నిల్వలకు భద్రతలేని స్థితి

విజయవాడ, ఫిబ్రవరి 5: నిన్న సాయంత్రం నుండి తెలంగాణా ప్రాంతాలనుండి రైళ్ళలోను, బస్సులలోను యీ ఉద్యమం వచ్చిన 400 మందికాక మరో 400 మంది వచ్చేశారు. నల్గొండ, వరంగల్, నిజామాబాద్, మహబూబాబాద్ ప్రాంతాలనుండి వచ్చిన వీరు అక్కడ జరుగుతున్న ఆందోళన పర్యవసానం తమకు కల్గిన భయంటం లేదని పోలీసు అధికారులకే యీ ఆందోళన చర్యలకు పూర్తి గొబ్బుతున్నారని ఆరోపించి అక్కడి అధికారులను యిక్కడికి, యిక్కడి అధికారులను అక్కడికి బదిలీచేయకూడదనీ ప్రశ్నిస్తున్నారు.

మంథెన తాలూకా

కరీంనగర్ జిల్లా మంథెనతాలూకాలోని అందపల్లి, మంథెన, బెంగుళూరు, పేరుపేట, మహాదేవపూర్, గ్రామాలలో రైతులు, కూలీలు సుమారు 10 వేలమంది ఆంధ్రులు నివసిస్తున్నారట. వారు అక్కడ సుమారు అయిదారువేల యకరాల భూమి కవులుకు తీసుకునిపొగాకు పండిస్తున్నారట. ఆ గ్రామాలలో ప్రస్తుతం 2 కోట్ల రూపాయలు విలువగల పొగాకు చెక్కలు కట్టిబడివుండని దానికి అక్కడ రక్షణ దొరకటంలేదన్నారు. తమకు తమ పొగాకు నకుకు రక్షణకోసం 10 మంది పోలీసులను యివ్వవలసిందిగా అధికారులకు అర్థించామని కాని వారు పెడచెవిని పెట్టారని అన్నారు. రక్షణ కోసం పోలీసులను నియమిస్తే ఆ ఖర్చులంతా రాపే భరించటానికి సిద్ధంగా ఉన్నామనికూడా వారు తెలిపు చేశారు.

ఆ సరుకు తోలుకురావటానికి లారీలు వారు రావటంలేదన్నారట. ఆంధ్రులంటే తిండి సదుపాయములుకూడా అమ్మటం లేదట. బ్యాంకులు కావల్సిన కట్టెలు అమ్మటం లేదట. నిల్వైన అమ్ముతామంటే వారిని బెదిరిస్తున్నారట. ఈ సందర్భంలో ఆ సరుకును యిక్కడికి తరలించడం ఎలాగ అని ఆందోళన కలిగా యిక్కడి నుండి తమ పోలీసు రక్షణ లారీలు తీసుకునిపోయి యిచ్చినట్లు తెలుస్తోంది అనే ఆలోచనలో యిక్కడికి వచ్చామని వారు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

నిజామాబాద్ జిల్లా పరిషత్ అసిస్టెంటు ఇంజినీయర్ భార్యపిల్లలు తమ భర్తల్కూడా తమతోనుండాలనికాబట్టి తమకు ఆమిత భయంగా వుంటోంది కనుక పిల్లలతో వచ్చేశామని అన్నారు. ఆలజడి రగ్గిన తరువాత పాఠశాలలుతీసిన తరువాత పరిస్థితులు ఆలోచించుకోవచ్చునన్నారు.

నల్గొండ జిల్లా దుప్పల్లిగ్రామ ఉపాధ్యాయులు, కరీంనగర్ ఉపాధ్యాయులు కొందరు కూడా నిన్న యిక్కడికి వచ్చారు. వరంగల్లునుండి ఒక డాక్టరు, ఒక ఉపాధ్యాయులు కూడా వచ్చారు.

తాము పనిచేస్తున్న కమిటీల్లోలో కనీసం అధ్యక్షులనియోక్తే తమలోనైతే తమ పోటీ సామాన్యునికి రక్షణ ఎక్కడిదని అని ప్రశ్నించారు.

ఆ ప్రాంతాలలో ప్రశాంతంగావుందని అధికారులు చెప్తున్న ప్రకటనలపట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

వరంగల్లులో ఆంధ్రయ్యలను బోర్నుకు (ఆంధ్ర అనే పదంవుంది కాబట్టి) ఒకపోలీసు అధికారి తిరిగేయుంచారని ఒకరు తెలియచేశారు.

నల్గొండలో ఒక కళాశాల ప్రిన్సిపాలు యిక్కడికి వచ్చేసి యిక అక్కడికి పోవటం లగాంధరం అన్నారు.

ఒక డజను కర్మకారుల కుటుంబాలు కూడా నిన్న వచ్చేశారు.

అక్కడ తలెత్తిన పరిస్థితులు అంతేసాధ్యంకాదని, నిత్యకూలీతనమ్మల్లో తిరగలమని అంటున్నారు.

271 మంది కాంగ్రెస్ సభ్యులు బి. కె. డి. లో చేరిక

మద్రాసు, ఫిబ్రవరి 5: మాజీ శాసన సభ్యుడు శ్రీ బి. శేషయ్య నేతృత్వంలో 250 మంది సభ్యులు 'రాష్ట్రకాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిరవధికంగా వేయడం' కారణంగా కాంగ్రెసు రాజీనామాలిచ్చి, బారతీయ క్రాంతి దళంలో చేరారు.

పార్టీ రాష్ట్ర, కేంద్ర కార్యనిర్వాహక వర్గాలలో శ్రీ సత్యబాబ్యాయుడుగారు సహా పలువురు పదవులందారు. రెండుసార్లు ఆయన కాంగ్రెస్ టికెట్టు గెలుపొందారు. 1940 నుండి ఆయన కాంగ్రెస్ సభ్యులుగా వుంటున్నారు.

హర్యానా విధాన సభలో తీవ్ర గందరగోళం

సభ్యుల కేకలమధ్య గవర్నర్ ప్రసంగానికి అభినందన తీర్మానం ఆమోదం

చండీఘర్, ఫిబ్రవరి 5: గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలుపే తీర్మానాన్ని హర్యానా విధానసభ నిన్న చివరి ఎరుగని గందరగోళ సన్నివేశాల మధ్య ఆమోదించింది.

అంతకుముందు తీర్మానంపై జరిగిన చర్చకు, ప్రతిపక్షవారు 90 సవరణలిచ్చి అంతరాయం కలుగజేయడంతో ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని పురస్కరించుకుని చర్చను ముగింపజేశారు.

సంయుక్త విధాయకదళ్ నుంచి నైదలు ప్రస్తుత మంత్రివర్గాన్ని బలపర్చాలని నిర్ణయించుకున్న కారణ సభ్యుడు శ్రీ జోగిందర్ సింగ్‌ను సభలో హాజరుపరచాలని, తేనివక్షంలో సభకార్యక్రమాలను కొనసాగనీయబోమని ప్రతిపక్షంవారు ప్రకటించారు. శ్రీ సింగ్‌ను ఎత్తుకుపోయారని వారు ఆరోపించారు.

అంతకుక్రితం తాము సందర్శించిన సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభనుంచి వెళ్ళడానికి నిరాకరించడంతో సభాపతి బ్రిగేడియర్ లభ్‌సింగ్ సభను 15 నిముషాలసేపు వాయిదా వేశారు.

అభినందన తీర్మానాన్ని వోటింగుకు పెట్టగా ప్రతిపక్ష సభ్యులుతేలి కేకలుపేయడం మొదలుపెట్టారు. కాంగ్రెసు సభ్యులు కూడా కేకలుపేశారు. ఆ గందరగోళంమధ్యనే సభాపతి తీర్మానాన్ని వోటింగ్‌పెట్టి ఆమోదించబడినట్లు ప్రకటించారు.

బంగాళాఖాతంలో రష్యా సాహసాలు

భారత్ ఖండన

టోక్యో, ఫిబ్రవరి 5: బంగాళాఖాతంలో నౌకాస్థావరాలు నిర్మించుకోడానికి సోవియట్ యూనియన్‌కు తగు వసతులు సమకూర్చాలని భారతదేశం అంగీకరించినదన్న వార్తను భారత ప్రతినిధి నిర్మల్ ఖండించింది.

భారతవిదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ వాయకస్థానాలు ఈ ప్రతినిధి నర్మం జపాన్ అధికారులతో సమర్పుర ఆసక్తి దాయకమైన విషయాలను గురించి నిన్నటి నుంచి చర్చలు జరుపుతోంది.

బారక్ శాంతిప్రదేశ్‌కేంద్ర, తమ యుద్ధ నౌకల సమ్మేళనాన్ని పర్యటనలకు అనుమతించాలని ఏ మిత్రదేశమైనా కోరినట్లయితే ఇలాంటి పర్యటనలకు అవకాశం వున్నదని ప్రతినిధివర్గం తెలిపింది.

నిన్న జరిగిన చర్చలలో ఆసియాకు సంబంధించి అమెరికా, రష్యాల విదానాలు ఆసియా స్వేచ్ఛాదేశాలమధ్య ప్రాంతీయ సహకారం చర్చకు వచ్చాయి.

లాహోర్‌లో లాఠీఛార్జి

పోలీసులకు విద్యార్థులకు సంఘర్షణ

లాహోర్, ఫిబ్రవరి 5: నిన్నటికి ఇద్దరు చనిపోయిన విద్యార్థులను చివరగొట్టడానికి పోలీసులు శవసమేతులను బలవంతంగా తీసుకుపోయి దహనం చేయగా ఈ సంఘర్షణ సంభవించింది.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య సంస్కరణలు కోరుతూ మూడు నెలలుగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా నిన్న విద్యార్థులు ప్రదర్శన జరిపారు.

పాత్రికేయుల సమ్మె

ఢాకా, ఫిబ్రవరి 5: ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లు సమయంలో పోలీసులు అనుసరించిన వైఖరికి నిరసనగా, సమర్పణగా లక్కిడి పత్రికేయులు నిన్న సమ్మెచేశారు.

రైలుపెట్టె టాపుపై ప్రయాణీకుల మృతి

తమిళనాడు తాత్కాలిక ముఖ్యమంత్రి విచారం

మద్రాసు, ఫిబ్రవరి 5: చెంబరంబాక్కం వద్ద నిన్నటిరోజు రైలు ప్రమాదంలో 28 మంది మరణించినట్లు సమాచారం గాయపడినట్లు విని తాను దిగ్భ్రాంతి చెందానని, అన్నా అంత్యక్రియలలో పాల్గొనే నిమిత్తతో ప్రయాణిస్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగినట్లు తెలిసి తన మనసు చికాకుపడ్డదని తమిళనాడు తాత్కాలికముఖ్యమంత్రి శ్రీ వి. ఆర్. నెడుంచెళియన్ ఒక సందేశంలో పేర్కొన్నారు.

రైల్వేమంత్రి శ్రీ పూనాచాకూడా సంతాప సందేశం పంపారు.

అన్నాదురై భౌతిక కాయాన్ని సమాధి చేయడానికి కారణాలు

మద్రాసు, ఫిబ్రవరి 5: శ్రీ అన్నాదురై భౌతికకాయాన్ని సమాధి చేయడంలో ఎదురైన సమస్యలు, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఆయన తనయుడు శ్రీ కరుణానిధి నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ విధంగా తెలిపారు.

మధ్యంతర ఎన్నికలు ప్రారంభం

కొన్ని నియోజక వర్గాలలో సెన్ వర్మచే స్వయంగా ఎన్నికల పర్యవేక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, నాగభూమి రాష్ట్రాలలో వారం రోజులపాటు జరగనున్న ఎన్నికలు నేడు ప్రారంభమవుతున్నాయి. ఈ ఎన్నికలలో 10 కోట్లకుపైగా ఓటర్లు పాల్గొనబోతున్నారు.

నాగభూమిలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. కాగా మిగతా నాలుగు రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికలు జరుగుతున్నాయి.

పశ్చిమబెంగాల్, పంజాబ్, బీహార్‌లలో ఫిబ్రవరి 9 న ఒకరోజుపాటు పోలింగ్ జరుగుతుంది. నాగభూమిలో ఫిబ్రవరి 9 నుండి మూడు రోజులు పోలింగ్ జరుగుతుంది.

మీరట్, ముజఫర్‌నగర్ జిల్లాలలో కొన్ని నియోజకవర్గాలలో బలహీనవర్గాలపై దౌర్జన్యం సాగుతున్నదని కొద్దిరోజులుగా వార్తలు వస్తున్నాయి. ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ సేన్‌వర్మ స్వయంగా ఈ నియోజకవర్గాలలో నేడు జరగనున్న ఎన్నికలు పర్యవేక్షిస్తారు.

ఉత్తరప్రదేశ్‌లో

ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ప్రజాప్రభుత్వం ఏర్పాటుకుగాను శాసనసభకు ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి నేటినుంచి నాలుగు దశలలో జరగనున్న ఎన్నికలలో 4.48 కోట్లకుపైగా ఓటర్లు పాల్గొనవున్నారు.

మొత్తం 425 శాసనసభా స్థానాలకు 2870 మంది పోటీ చేస్తున్నారు. నేడు మొదటి దశగా 150 నియోజకవర్గాలలో జరిగే పోలింగ్‌లో 1.58 కోట్ల ఓటర్లు పాల్గొంటారు.

దేశంలో అత్యధిక జనాభాగల రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ప్రజాప్రభుత్వం అధికారంలో లేకుండా ఎన్నికలు జరగడం ఇదే మొదటిసారి. 1967 సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడిన రాజకీయ గందరగోళం అనంతరం రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించబడింది.

గత రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో ఓటర్లసంఖ్య 26.78 లక్షలమేరకు పెరిగింది. 1962లో పోల్చిచూస్తే ఈ పెరుగుదల 81.84 లక్షలు ఉన్నది.

నేడు యిద్దరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ సి. బి. గుప్తా (కాం), శ్రీ చరణ్‌సింగ్, తొమ్మిదిమంది మాజీమంత్రుల నియోజకవర్గాలలోకూడా పోలింగ్ జరుగుతుంది. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి నియోజకవర్గంలో కూడా నేడే పోలింగ్ జరుగుతుంది.

శ్రీ చరణ్‌సింగ్ భారతీయ క్రాంతిదళ్ అలీగఢ్‌జిల్లా, బాగ్పత్‌నుండి భారతీయ క్రాంతిదళ్ టిక్కెట్టుపై పోటీ చేస్తున్నారు. అతడు ప్రజాజీవితంలోకి రావడం ఇదే ప్రథమం. అదే నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న శ్రీ మోహన్‌లాల్ గౌతమ్‌కు అమితమైన పోటీ తీవ్రంగా వున్నట్లు తెలుస్తున్నది.

నేడు పోటీ చేస్తున్నవారిలో పార్టీలవారిగా అభ్యర్థుల సంఖ్య ఇలా వున్నాయి: కాంగ్రెస్: 150, జనసంఘం: 135, బి. కె. డి: 141, ఎస్. ఎస్. పి: 83, పి. ఎస్. పి: 30, కమ్యూనిస్టు: 31, మార్క్సిస్టులు: 9, స్వతంత్ర పార్టీ: 27, ఇండిపెండెంట్లు: 255.

వీరిలో శ్రీమతి చరణ్‌సింగ్‌కాక 11 మంది మహిళలున్నారు.

నైనిటాల్, జాన్‌పూర్ జిల్లాలలో రెండు నియోజకవర్గాలలో అతివాద, మితవాద కమ్యూనిస్టు అభ్యర్థులు ఒకరితో ఒకరు పోటీ చేస్తున్నారు.

కాలండర్లతో ఎన్నికల ప్రచారం

కలకత్తా, ఫిబ్రవరి 5: కొత్తగా ఏర్పాటైన భారత జాతీయ ప్రజాస్వామిక సంఘటన తరపున పశ్చిమబెంగాల్ సభ్యత్వేతర ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల నియోజకవర్గాలలో వోటర్లకు ఆ పార్టీ తరపున కాలెండర్లు పంచిపెట్టడం జరుగుతున్నది.

అట్టలతో తయారైన ఆ కాలెండర్లపై పార్టీ ఎన్నికలగుర్తు అయిన పావురాలజంట ముద్రించబడింది. తమ అభ్యర్థుల నియోజకవర్గాలలో ఆ పార్టీ సినిమాస్లైడ్లద్వారా కూడా ప్రచారం చేస్తున్నది.

సైగాన్‌కు 60 జెట్ ఫైటర్లు

అమెరికా సరఫరా

సైగాన్, ఫిబ్రవరి 5: దక్షిణ వియత్నాం నుంచి అమెరికా ఉపసంహరణ జరిగితే సైగాన్ ప్రభుత్వ సైనిక స్థితిగతులను పటిష్టంచేసే ఉద్దేశ్యంతో అమెరికా 60 కొత్త జెట్ ఫైటర్ విమానాలను సైగాన్‌కు యిస్తామని అధికార వర్గాలద్వారా తెలియు వచ్చింది.

ఈ 60 విమానాల ఖరీదు 13.5 కోట్ల రూపాయలు వుంటుంది. అమెరికా దక్షిణ వియత్నాంకు 300 హెలికాప్టర్లను యివ్వగలదనే వార్త వచ్చిన దరిమిలా సైగాన్ సమాచారం తెలిసింది.

అమెరికా ఆశయం కోరిన చైనా దౌత్యప్రతినిధి

వాషింగ్టన్, ఫిబ్రవరి 5: సెంగ్‌లో చైనా చార్జ్-డి-ఎఫైర్స్‌గా పనిచేసిన లియూహ్ హువా నిన్నటిరోజుకు వచ్చి రాజకీయ ఆశ్రయంకోరినట్లు విదేశాంగశాఖ ప్రకటించింది.

యు. పి. లో డి. ఏ. పెంపు

లఖ్నో, ఫిబ్రవరి 5: నెలకు 499 రూపాయలవరకు వేతనంపొందే ప్రభుత్వోద్యోగులందరికీ కరవుభత్యాన్ని పెంచినట్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

ఈ పెరుగుదల 61 రూపాయలనుంచి 11 రూపాయలవరకు వున్నది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగుకోట్ల రూపాయల అదనపు భారం అవుతుంది.

సామరస్య పూర్వకంగా భారత్-పాక్ వివాదాల పరిష్కారం: న్యూజిలాండ్ ప్రధాని

ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: భారత్, పాకిస్తాన్ వివాదాల సమితి నియమావళికి, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు అనుగుణంగా సామరస్యపూర్వకంగా పరిష్కరించడంద్వారానే ఆశాభావాన్ని న్యూజిలాండ్ ప్రధాని శ్రీ కెయిత్ హోలియోకు వ్యక్తం చేశారు.

శ్రీ హోలియోకు పాకిస్తాన్‌లో నాలుగు రోజులపాటు అధికారయుతంగా పర్యటించి వస్తూ మంగళవారం ఇక్కడ విలేకరులతో ఈ విషయాన్ని పేర్కొన్నారు.

అంతర్జాతీయ వివాదాల సమితి నియమావళితో పేర్కొన్నవిధంగా శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించాలని న్యూజిలాండ్, పాకిస్తాన్ నాయకులు అంగీకరించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భారత్, పాకిస్తాన్ సంబంధాలను వివరించి, కాశ్మీర్‌కు, గంగాజలం వినియోగానికి సంబంధించిన ప్రధాన వివాదాల పరిష్కారంలో పురోగతి జరగవలసిందని ఆందోళనను వెలిబుచ్చారు.

ఈ విషయాన్ని లేదా పాకిస్తాన్ నొక్కి చెప్పింది.

అమెరికా అధికారి అనుసరిస్తున్న సంప్రదాయాన్ని పాటించడం జరిగిందని, తమిళనాడు పర్యటనలో ముఖ్యమంత్రి, ప్రముఖ తమిళ పండితులలోనూ (శ్రీ ఎం. కరుణానిధి నేడిక్కడ తెలిపారు.

అమెరికా అధ్యక్షుడి అభిప్రాయం

తెలంగాణా శరణార్థుల కుటుంబాలు

అమలాపురం, ఫిబ్రవరి 5: ఇక్కడ విద్యార్థుల ఆందోళన ప్రశాంతంగా జరుగుతోంది. తెలంగాణా శరణార్థుల కుటుంబాలు 63 విన్నట్టుకు వచ్చాయి. వీరు పెదకుర్రు, అల్లవరం గ్రామాలకు చెందినవారు. ఆర్. డి. ఒ. శ్రీ బి. రామారావు వారికి ప్రయాణపు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్. టి. సి. బస్సులు నడుపుతున్నారు. (స్వ. వి.)

ఏలూరులో

ఏలూరు, ఫిబ్రవరి 5: గత వారంరోజులుగా జిల్లా జిల్లాగా నిరాహారదీక్షలు చేస్తున్న స్థానిక విద్యార్థులు ప్రజాసంఘం విజ్ఞప్తిని పరిష్కరించుకుని తమ దీక్షను విరమించారు.

తెలంగాణా ప్రాంతంనుంచి వచ్చిన 18 మందిని పోలీసు అధికారులు వారివారి గ్రామాలకు పంపారు. (స్వ. వి.)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: న్యాయమూర్తి గారి కృషి మిత్రకాదు. నిన్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమించబడ్డ కోయాంగశాఖ నిన్న ప్రకటించింది.

బోసురెడ్డి నిరశనదీక్ష విరమణ

తెలంగాణా దురంతాలపై విద్యార్థి నాయకుని ప్రకటన

తెనాలి, ఫిబ్రవరి 5: తెలంగాణాలో జరిగిన మారణదురంతాలపై న్యాయవిచారణ జరిపించడానికి, నష్టపోయిన ఆంధ్రులకు పరిహారమివ్వడానికి కృషిచేయగలమని తెనాలి పురప్రముఖుల వివిధ పార్టీల పెద్దలు యిచ్చిన హామీని పురస్కరించుకుని, మొన్న అర్థరాత్రి తెనాలి విద్యార్థి కార్యావరణ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి తమ అమరణ నిరాహారదీక్ష విరమించారు.

ఆయన నిన్న ఒక ప్రకటన చేస్తూ, తెలంగాణావాసుల రక్షణ పేరుతో కొన్ని అదృశ్యశక్తులప్రోత్సాహంతో ప్రత్యేకతెలంగాణా నినాదంతో కొన్ని విచ్ఛిన్నకరశక్తులు తల ఎత్తాయని, గత జనవరి 15 నుండి తెలంగాణాలో మానవత్వానికేమచ్చతెచ్చేహేయకృత్యాలెన్నో జరిగాయని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్యతకు, సమగ్రతకు రక్షణకు పెద్దలుచేసే ప్రయత్నాలు సఫలమైతే, విద్యార్థులోకంపట్టనట్టు పూరుకోకుండా శాంతియుతంగా తుదివరకు పోరాటం సాగిస్తాం దని ఆయన తమ ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ రెడ్డి జనవరి 30వ తమ దీక్షప్రారంభించారు.

వల్లిపాలెం

వల్లిపాలెం సంగాయతి సమితి గాంధీజీ శతజయంతి సందర్భంగా హరిజనులకు కొన్ని సౌకర్యాలు సమకూర్చింది.

శ్రీశైల క్షేత్రం - కర్నూలు జిల్లా.

శివరాత్రి మహోత్సవములు

"శ్రీశైలశిఖరం - దృష్ట్వా - పునర్జన్మ నవిద్యతే"

పురాణ ప్రసిద్ధము— చారిత్రక ప్రసిద్ధమగు మోక్షదాయకమైన యీవుడు శ్రీశైలక్షేత్రమున వెలసిన జ్యోతిర్లింగ రూపుడగు శ్రీ మల్లికార్జునునిని— అష్టాదశశక్తి యగు శ్రీ భ్రమరాంబా దేవిని మహాశివరాత్రి నందర్

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం మాఘ బ. చవితి

1969 సం. ఫిబ్రవరి 6 గురువారం

గురు: చవితి: రా. 8.57, ఉత్తర: సా. 4.49, వర్జ్యం: రా. 1.19 మొదలు 2.56 వరకు.

1969 సం. ఫిబ్రవరి 7 శుక్రవారం

భృగు: పంచమి: రా. 8.34, హస్త: సా. 5.6 వర్జ్యం: రా. 1.3 మొదలు 2.39 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మవంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము

శ్రీ కీలకనామ సం. మాఘ బ. చవితి
గురువారం

పాకిస్తాన్ ఆకాంక్ష

—:o:—

న్యూజిలాండ్ ప్రధాని మంత్రితో కలిసి పాకిస్తాన్ అధ్యక్షుడు చేసిన సమిష్టి ప్రకటనను బట్టి సమితి సూత్రాల ప్రకారము, అంతర్జాతీయ ధర్మ సూత్రాల ప్రకారము భారత దేశంతో ఉన్న తగాదాలను సామరస్యంతో పరిష్కారం చేసుకోడానికి పాకిస్తాన్ తన సంసిద్ధతను ప్రకటిస్తున్నట్లు వ్యక్తం అవుతున్నది. సమితి ధర్మ ప్రణాళికను అనుసరించడం, అంతర్జాతీయ ధర్మాలను అనుసరించడమే పాకిస్తాన్ లక్ష్యం అయితే, భారత దేశంతో ఆ దేశం వివాదాలు ఇంతకాలం పరిష్కారం కాకుండా ఉండవలసిన అవసరమే కనిపించదు. ఎందుచేత నంటే, సమితి సిద్ధాంతం ఏ రాజ్యం మధ్య ఎటువంటి తగాదా ఉన్నా, ఆ తగాదా శాంతియుతంగా పరిష్కారం కావాలని, మంతనాల ద్వారా పరిష్కారం కావాలని, బలప్రయోగం పనికిరాదని చెబుతున్నది. భారతదేశానికి సంబంధించినంతవరకు పాకిస్తానితో అన్ని తగాదాలను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలనే పట్టుదల ఆదినుంచీ వ్యక్తం అవుతూనే ఉంది. సింధు నదీజలాల వివాదం విషయంలో, కచ్ వివాదం విషయంలో, ఇంకా అనేకరకాల వివాదాల విషయంలో భారతదేశం ఈ వైఖరి ప్రస్ఫుటం అవుతూనే ఉంది. ఇటీవల భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ రెండు దేశాల మధ్య వివిధ సమస్యల పరిష్కారానికి సమిష్టి యంత్రాంగం ఏర్పాటు సూచన ఒకదానిని చేశారు. ఈ ప్రతిపాదన పాకిస్తాన్‌కు రుచించక పోవడం విచారకరం. ఆ ప్రతిపాదనను ఆమోదించడంవల్ల పాకిస్తాన్ యొక్క వాదపద్ధతికి ప్రాబల్యం కలుగుతుంది అన్నది లేకపోగా, పాకిస్తాన్ ఇప్పుడు ప్రదర్శిస్తూ వస్తున్న ఆకాంక్షకు ఎంతో బలం చేకూరి ఉండేది. ఉభయ దేశాల మధ్యనున్న వివాదాలను గురించి ఆలోచించుకోడానికి దక్కిన మార్గం ఏర్పడేది. మరి భారత ప్రధాని ప్రతిపాదన ఏమిటంటే మాచిన, సమితి ప్రణాళికకు గాని, అంతర్జాతీయ ధర్మ సూత్రాలకుగాని వ్యతిరేకం అయినటువంటిది కాదు.

పాకిస్తానులో వచ్చిన విచిత్రం ఏమంటే, ఆ దేశం ఏక విధమైన మిలిటరీ మంత్రిత్వంలో ఎడి బాధ దుత్తున్నది. భారతదేశంతో వివాదాలు లేకపోతే, దేశంలో ఐకమత్యాన్ని నిలపడం కష్టం ఏమోనన్న ఒక విచిత్ర అభిప్రాయాన్ని ఆ దేశం నాయకులు పెంచుతున్నారన్నది జగద్విదితం అయిన విషయం అయితే ఈ విద్ధతి మూలంగా గనుక పాకిస్తాన్‌లో జనాభా ఐక్యత సాధ్యమైనా లేదు. ఇప్పుడు పాకిస్తాన్‌లో సాగుతున్న సంఘటనలే ఇందుకు సాక్ష్యం. భారత దేశంతో పాకిస్తాన్ తగాదాలు ఇప్పటి ఆ దేశంలోని సంఘటనలకు విషయాలు కాకపోవడాన్ని ఇప్పుడు గమనించడం ముఖ్యం. పాకిస్తాన్ సంతరంగికి సమ్యులనే అక్కడి ప్రజలు చేపట్టిన ఆందోళనను సాగిస్తున్నారు. దీనినిబట్టి భారతదేశంతో వివాదాలు పాకిస్తాన్‌లో భాద్రైక్యతా సాధనకు ఉపకరణాలు కాగల కాలం తీరిపోయిందని, పాకిస్తాన్ ప్రజలు బాహ్యముఖత్వం నుంచి అంతర్ముఖులు అవుతున్నారని గూడా ఇంకా వల్ల విదితం అవుతున్నది. ఈ పరిస్థితిలో ప్రజలను పూర్వపు ఎద్దతులలోనికి బాహ్యముఖులను చేయాలంటే కుదిరే పనే కాదు. సాధ్యమో కూడా చెప్పలేము ఈ విషయాన్ని పాకిస్తాన్ నాయకులు ఎంతత్వరగా గ్రహిస్తే, వారికీ, వారి దేశానికి గూడా అంత మంచిది.

భారతదేశంతో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకోవడంవల్ల పాకిస్తాన్‌కు, పాకిస్తాన్‌తో సత్సంబంధాలను సాధించడం వల్ల భారతదేశానికి అనుకూలమైన లాభాలు ఒనగూడే పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని పాకిస్తాన్ మిత్రులలో ఒక్క చైనాతప్ప తక్కిన అందరు నొక్కి వక్కాణిస్తూనే ఉన్నారు. ఈ తగాదాలు ఎట్లా తీరుతాయి అన్నది ఇప్పుడు సమస్యకాదు. తీర్చుకోవడానికి మార్గం ఏమిటి అన్నది ఇప్పుడు ఆలోచించవలసిఉంది. ముఖాముఖి మంతనాలు పనికిరాకపోతే మార్గమూ పనికిరాక, భారతప్రధాని చేసిన సమిష్టి యంత్రాంగం సూచన పనికిరాక, పాకిస్తాన్‌కు పనికివచ్చే మార్గం ఏమిటో అధ్యక్షుడు ఆయూబ్ చెప్పవలసిఉంది. నిర్యుద్ధిగంది సిద్ధతకు ఆయన ఇటీవల కొన్ని షరతులతో పురుద్ఘరించారు. ఆ షరతులు పెట్టడం చేత, ఆయన ప్రయత్నం పరిచ్ఛిన్నం అవుతున్నది. ఎటువంటి షరతులు లేకుండా మంతనాలకు దిగినంతే మాత్రం చేత ఎవరికి వచ్చిన నష్టం గాని ఏమీ లేదు. ఇప్పటి మంతనాలు ఆరంభం కావడం అన్నదే ముఖ్య విషయం. ఇప్పుడు పాకిస్తాన్‌కు ఇది ముఖ్యం అయినంతగా మరి ఎప్పుడూ లేదు. దేశం అభివృద్ధి అవసరమైనంత రక్షణ వ్యయం తగ్గి విడుదల కావాలంటే, పాకిస్తాన్ భారత్‌తో సయోధ్యను సాధించుకోవలసి ఉంది. భారతదేశం సంగతిగూడా అంతే. ఈ రెండు దేశాలు సఖ్యతతో ఉన్నప్పుడే భారత ఉపఖండంలో నిజమైన శాంతి ఏర్పడి, ఆసియా ఖండంలోనే కొత్త అధ్యాయం ప్రారంభం అవుతుంది. భారత పాకిస్తానుల సయోధ్య, దాని విరుపులేని ఆర్థికాభ్యుదయము, భారత ఉపఖండానికేగాక, ఆసియాకు, ప్రపంచానికిగూడా ముఖ్యం. ఇప్పుడు పాకిస్తాన్‌లో జరుగుతున్నదానికి కారణం ఈ ఆర్థిక అభ్యున్నతి విషయానికి సంబంధించినదే కాబట్టి భారత పాకిస్తాన్‌లు ఎంత త్వరగా ముఖాముఖి మంతనాలద్వారా తమ వివాదాలను పరిష్కారం చేసుకోగలిగితే అంతమంచిది.

శాంతి, సుస్థిరతల సాధనకు కాంగ్రెసును బలపరచాలి

బీహార్ ఎన్నికల సభలలో ప్రధాని విజ్ఞప్తి: ప్రతిపక్షాలకు నిర్దిష్ట పథకం లేదని వివరణ

పాట్నా, ఫిబ్రవరి 5: శాంతి, సుస్థిరత అభ్యుదయ సాధనకు కాంగ్రెస్‌కు బాసటగా నిలవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న దక్షిణ బీహార్‌లోని షాబాద్, పాల్ము, కజరిబాగ్ జిల్లాలలో జరిగిన బహిరంగ సభలలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

సమారు 10 లక్షలమంది హాజరైన ఈ సభలలో దాదాపు ఏడు మహిళలు వున్నారు.

జనసంఘ్, సంయుక్త సోషలిస్టు పార్టీలు, ఎస్. ఎస్.పి. లను ఆమె విమర్శిస్తూ ఈ పార్టీలకు క్రమశిక్షణ, శాంతిరక్షణపట్ల విశ్వాసం లేదన్నారు. అల్లర్లను రేకెత్తించడం ద్వారా తమ లక్ష్యాలను సాధించుకోదలంచిన వారికి నమ్మకం కూడదన్నారు

ప్రతిపక్షాలకు వారిద్దరు నిర్దిష్టమైన కార్యక్రమం ఏమీలేదని ఆమె పేర్కొంటూ, సి. స్థిరత్వాన్ని ఏర్పాటుచేసి, అభ్యుదయంవైపు నడిపించగల పార్టీ అభ్యర్థులకు మాత్రమే వోటు వేయవలసిందని, మధ్యంతర ఎన్నికలను ఒక సవాలుగా భావించవలసిందని బీహార్ ప్రజలను కోరారు. కాంగ్రెస్ మాత్రమే సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పి, అభ్యుదయం సాధించగలదన్నారు.

బీహార్‌లో వరుసగా మూడు కాంగ్రెసేతర ప్రభుత్వాల నిర్వహణవల్ల కలిగిన అనుభవాన్ని బీహార్ ప్రజలు చవిచూశారని, మిశ్రమ ప్రభుత్వంలోని పార్టీలు విభిన్న సిద్ధాంతాలతో జరిపిన రాజకీయ కుమ్మక్కులు కలహించుకొని ఏర్పాటు చేసిన పోయినవని ఆమె ప్రకటించారు.

భాషావివాదాన్ని గురించి ఆమె ప్రస్తావిస్తూ, కాంగ్రెస్‌పార్టీ హిందీభాషా వ్యాప్తి లక్ష్యాన్ని చేపట్టి, దక్షిణభారతంలో దానిని వ్యాపింపచేయడంలో విజయవంతమైనదని అన్నారు.

జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి ఒక ఎన్నికసభలో మాట్లాడుతూ చరిత్రను చదవవలసిందిగా తనను ఉద్దేశించి అన్న మాటను గురించి శ్రీమతి గాంధీ కోపంగా ప్రస్తావిస్తూ, 'నేనేం చరిత్రను సృష్టించాను అని అన్నారు.

శేషంలోని మతకలహాలన్నింటికి జనసంఘ నిదే బాధ్యత అని శ్రీమతి గాంధీ చెప్పారు. స్వాతంత్ర్యపోరాటంలో కాంగ్రెస్‌తప్ప మరే ఇతర పార్టీ పాల్గొనలేదన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన కాంగ్రెస్ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కట్టుబడివుందని, కాని ఇతర పార్టీలకు ఈ ప్రజాస్వామ్య హక్కులపట్ల విశ్వాసంలేదని అన్నారు.

దారిద్ర్య నిర్మూలనకు కాంగ్రెస్ పోరాడుతున్నదని దేశాన్ని పీడిస్తున్న చెడులను వెక్కిరించేకి ఊరుకోకపోగా దారిద్ర్యమనే దాన్ని నిర్మూలించేవరకు శాంతి వుండదని, ఈ లక్ష్య సాధనకే పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించామని చెప్పారు.

బీహార్‌లో 6 జిల్లాల్లో 600మంది పోటీ

పాట్నా, ఫిబ్రవరి 5: బీహార్ మధ్యంతర ఎన్నికలలో ధన్‌బాద్, హజారీబాగ్, రాంచీసమీప సింగ్‌భమ్, సంతాల్‌పరగణాల జిల్లాలలోని 79 స్థానాలకు కాంగ్రెస్, జనసంఘ్, జనతాపార్టీ, కమ్యూనిస్టులు, సంయుక్తసోషలిస్టుపార్టీ, వివిధ జార్ఖండ్‌వర్గాలవారు సుమారు 600 మంది అభ్యర్థులను నిలబెడుతున్నారు.

ఈ జిల్లాలలో యు. ఎస్. ఐ. పరిశీలన జరిపిన చూసినప్పుడు ఎన్నికలపట్ల ప్రజలు ఉదాసీనంగా వుండటం ఆయనకు కనిపించింది. పోటీచేసే అభ్యర్థులలో బహు కొద్దిమంది మాత్రమే హారుమూల గ్రామాలలో పర్యటించారు.

అధికాంశుల సంఖ్యాబలంగల యీ జిల్లాలలో జార్ఖండ్ పార్టీకి ఎక్కువ ప్రాబల్యంవున్నట్లు కనబడుతున్నది.

రాజకీయంగా మాత్రమే విరోధం

ఈ ప్రాంతాలలో ప్రజాస్వామిక లక్షణాలు బాగా కనబడుతున్నవి. ఇప్పటి అభ్యర్థులలో రాజకీయ విరోధమేగాని, వ్యక్తిగత ద్వేషం లేదు.

సెరైకెల్లా నియోజకవర్గంలో భాషను ఆధారంగా చేసుకుని స్వతంత్రపార్టీ అక్కడ ప్రచారంచేస్తున్నది.. ఒరియా భాష మాట్లాడే ప్రజలు ఆ ప్రాంతంలో హెచ్చుగావున్నారు. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌దేవ్‌ను ఆ ప్రాంతంలో ఎంతో గౌరవిస్తారు.

ఈ ప్రాంతంలో సంయుక్త సోషలిస్టు లోకతంత్రిక, కాంగ్రెస్, జనతాపార్టీల ఐక్య సంఘటనకు ఎక్కువగా బలంలేదు.

జమ్‌షెడ్‌పూర్‌లో కాంగ్రెసు, జనసంఘ్, కమ్యూనిస్టు పార్టీల మధ్య త్రికోణపు పోటీ వున్నది. సార్వత్రికఎన్నికల్లో జమ్‌షెడ్‌పూర్ తూర్పు, పడమర నియోజక వర్గాలనుండి కూడ కాంగ్రెస్ గెలిచింది.

హజారీబాగ్‌జిల్లాలోని 16 స్థానాలకు 100 మందికి పైగా అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. దామోదర్‌రాజా యీ పోటీ సుందరా, చిత్రి నియోజక వర్గాలనుండి పోటీచేస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రజలు ఆయనను భక్తితో కొలుస్తుంటారని, ఆయన హెలికాప్టర్ ఆకాశంలో వెడుతుంటే ప్రజలు యిప్పటికీ మోకరిల్లుతుంటారని ఒక పాటశాల ఉపాధ్యక్షుడు తెలిపారు.

భారత్‌లో ఒకసారి 10 సిగిరెట్లు వాడకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: భారతదేశంలోనే సరి సగటున 10 సిగిరెట్లు వాడకం వున్నది. దాగా యీ సంఖ్య బ్రిటన్‌లో 176, అమెరికాలో 217 వుంది.

భారతదేశంలో 11 సిగిరెట్లు పుట్టత్తిదారులు 830రకాల సిగిరెట్లను తయారు చేస్తున్నారు. వీటిలో 15 ఫిల్టర్‌టిప్‌లుగా వున్నాయి.

సిగిరెట్ ఉత్పత్తిదారుల సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. తకర్ నిన్న యీ విషయాన్ని పత్రికల విలేకరులకు తెలియజేశారు.

1949 వరకు విదేశీ సహకారం పైనే సిగరెట్ పరిశ్రమ ఎక్కువగా ఆధారపడి వుండేది. ప్రస్తుతం 99 శాతం భారత్‌లోనే తయారైన వస్తువులతోనే యీ పరిశ్రమ సాగుతున్నది. (యు. ఎన్. ఐ.)

యు. పి. లో కాంగ్రెస్ జనసంఘ్ కార్యకర్తలకొట్లాట

లక్నో, ఫిబ్రవరి 5: సరోజనీనగర్ నియోజకవర్గంలో భారుంబా, గారీ గ్రామాల మధ్య జనసంఘ్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయగా ముగ్గురు జనసంఘ్ కార్యకర్తలు గాయపడ్డారు.

ఈ నియోజకవర్గంలో మాజీముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త పోటీ చేస్తున్నారు. (యు. ఎన్. ఐ.)

వృద్ధయువతరాలమధ్య స్పర్ధయే విద్యార్థి ఆందోళనలకు మూలం

ప్రముఖ బ్రిటిష్ విద్యావేత్త అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: వృద్ధతరం, యువతరం వారికిమధ్య తలయెత్తిన స్పర్ధల వలనే ప్రపంచంలో అనేక ప్రాంతాలలో విద్యార్థి ఆందోళనలు జరుగుతున్నట్లు బ్రిటిష్ మండలి అధ్యక్షుడు లార్డ్ పుల్టన్ అభిప్రాయపడుతున్నారు.

బ్రిటన్‌లో ప్రముఖ విద్యావేత్తగా పరిగణింపబడుతున్న లార్డ్ పుల్టన్ నిన్న విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, తక్కువ సంఖ్యలోని విద్యార్థులలో మాత్రమే యీ అంశాలు కనిపిస్తున్నవని అన్నారు.

విశ్వవిద్యాలయాలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే. ఈ ఆందోళనల విషయంలో తగుచర్యలు తీసుకునే అధికారం వాటికి లేదు అని ఆయన అన్నారు.

యువతరం విద్యార్థులలో అల్పసంఖ్యాకులవారి కోర్కెలను తీర్చగలిగితే అల్పసంఖ్యాకవర్గంలోనివారి కోర్కెలు తీరుతాయి అని గూడా లార్డ్ పుల్టన్ అభిప్రాయపడ్డారు. ఏవైనప్పటికీ కాలక్రమేణ విద్యార్థిలోకంలో అశాంతి సమసిపోయిందని ఆయన అన్నారు.

భారతదేశంలో శాస్త్రవిజ్ఞాన బోధన,—మానవతాశాస్త్రాల బోధనలో బ్రిటిష్‌మండలి తోడ్పడుతున్నదని ఆయన అన్నారు.

భారత విశ్వవిద్యాలయాలలో బ్రిటిష్‌మండలి చేయదగు సహాయం గురించి ఆయన కేంద్ర విద్యామంత్రి త్రిగుణసేన్‌తో చర్చలు జరిపారు.

వివిధ విశ్వవిద్యాలయాలలో సహకారంగాక, ఏదో ఒక కేంద్రీకృత వ్యవస్థతో బ్రిటిష్ మండలి సహకరించటానికి సుముఖంగా వున్నదని లార్డ్ పుల్టన్ అన్నారు.

బ్రిటన్‌లోవున్న బోధనాపద్ధతులను భారత దేశంలోగూడా అమలుజరిపితే అవి ఎంతో ఉపయుక్తంగా వుంటుందని ఆయన అన్నారు.

ఫ్రెంచి సైన్యాధిపతి ఢిల్లీ రాక

భారత్‌లో 10 రోజుల పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఫ్రెంచి సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ ఎమిలీ కాంటారెల్ భారత్‌లో పది రోజుల పర్యటనకై నిన్న ఇక్కడకు వచ్చారు.

ఢిల్లీ పాలం విమానాశ్రయంలో భారత సైనిక దళాల అధిపతి జనరల్ పి. పి. కుమారమంగళం ఢిల్లీలో ఫ్రెంచి రాయబారి శ్రీ జెండారిడన్‌లు ఫ్రెంచి సైన్యాధిపతి కాంటారెల్‌కు స్వాగతమిచ్చారు.

జనరల్ కుమారమంగళం 1967 లో ఫ్రాన్సువెళ్ళినప్పుడు ఫ్రెంచి సైన్యాధిపతిని భారత్ సందర్శించవలసిందిగా ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని పురస్కరించుకుని జనరల్ కాంటారెల్ ఇప్పుడు మన దేశానికి వచ్చారు.

జనరల్ కాంటారెల్ ఢిల్లీలో వుండగా, రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను, రక్షణ శాఖ కార్యదర్శి హెచ్. సి. సారిన్‌ను కలుసుకుంటారు.

ఇండోనీసియాలో అగ్నిపర్వతం పేలుడు

30 వేల ఎకరాలు ధ్వంసం: లక్ష మందికి నిరాశ్రయం

జకార్తా, ఫిబ్రవరి 5: ఇండోనీసియాలోని పోరెన్‌దీవిలో ఇజాఅగ్నిపర్వతం పేలడం ఫలితంగా 30200 ఎకరాలలోగల తోటలు ధ్వంసమైనవని లక్షమందినిరాశ్రయులైనారని సమాచారం చేరింది.

పోరెన్‌దీవి ముఖ్యపట్టణమైన ఎండీలో 177 ఇళ్ళు, ఆరు మసీదులు, మూడుస్కూళ్ళ భవనాలు కూలిపోయాయి. ప్రాణనష్టం సంభవించినదీ లేనిదీ తెలియలేదు.

కాలికట్, ఫిబ్రవరి 5: పూలపల్లి వైర్‌లెస్ స్టేషన్‌పై దాడి సందర్భంలో అరెస్టు అయి రిమాండులో వున్న సబ్జైలు లగ్గ శ్రేణి నాయకురాలు కుమారి అజిత తరఫున దాఖలు చేయబడిన జామీను దరఖాస్తును, జిల్లా సెషన్సు జడ్జి నిరాకరించారు.

లేఖలు

మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రకటన

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన గురించి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాసాని వెంకటరత్నం గారి పేట దిన పత్రికలలో ప్రచురింపబడిన ప్రకటనపై జనసంబంధ శాఖామాత్యులు శ్రీ కొండాలక్ష్మణబాపూజీ గారి విపరీత అత్యంత హాస్యాస్పదముగా ఉన్నది.

తెలంగాణా ప్రాంతములో, ఆంధ్రప్రాంతము వారిపై జరుగుతున్న అత్యాచారములు ఎటువంటివారినైన ఆవేశపూరితులను చేస్తాయన్న శ్రీ కాసాని ప్రకటనపై మంత్రి ఎద్యులు ఆంధ్ర ప్రాంతములో తెలంగాణా ప్రాంతము వారిపై జరుగుచున్న అత్యాచారములను శ్రీ కాసాని గుర్తించాలన్నారు. ఈ విషయము మరీ విచిత్రముగా వున్నది. యీ ఆంధ్ర దేశములోని ఎవరి దృష్టికీ రాని విషయము మంత్రిగారికొక్కరి దృష్టికే వచ్చిన దంటే ఆలోచించ వలసిన విషయమే.

నేతలు, ప్రజలు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు ఉద్యోగస్తులు కట్టుబట్టలతో ప్రాణము గుప్పెటలో పెట్టుకొని ఆంధ్రప్రాంతానికి తరలి వస్తున్నారన్న విషయాన్ని మంత్రిగారు చాలచిన్న చూపు చూచి ఉంటారనుకుంటాను. లదేవిధముగా ఆంధ్ర ప్రాంతములోని తెలంగాణావారిలో ఎంత మంది ప్రవాసం నెలుతున్నారో అలాంటి వివరాలేమైనా మంత్రిగారు చెప్పగలరా అని సవాలు చేస్తున్నాము. ఆంధ్రప్రాంతములోని ప్రజలు తమ సోదర తెంగాణావారిపట్ల ఇంతవరకు సుహృద్భావములతో నున్నారు. ఇకముందు కూడా ఉంటారని హామీ ఇస్తున్నాము. ఇలా అనడానికి రంగాచార్యులుగారి లాంటి అమానుష హత్యలేమీ ఆంధ్రప్రాంతంలో జరుగక పోవుటయే చక్కని ఉదాహరణ అందుకు మేమంతా గర్విస్తూ మా తెలంగాణా సోదరులను కూడా మాతో సహకరించమని కోరుచున్నాము.

సైన్యసంఘటన గురించి మంత్రిగారు ఏమి సమాధానము తెల్పెదరో వినకుతూహలముగా నున్నది. అమానుష చర్యలు జరిగిన ఒక్క ప్రదేశమున్నైనను, బాధ్యతగల మంత్రిగారు దర్శించి ఆ చర్యలను ఆపగలిగారేమో తెలియచేయగలరా? హింసాత్మక చర్యలు ఎవరు చేసినా ప్రత్యేకించి ఒకే భాష, సంస్కృతి గల ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతము వారి పై యింకొకరు చేయి చేసుకున్నారనుట ఎంతో నాగరికనీయమయిన విషయము.

మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రియైన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ యీమధ్య జరుగుచున్న అలజడులను గురించి ఎంతగానో విన్నులై విచారించుచుండగా బాధ్యతగల మంత్రిగా శ్రీ కొండాలక్ష్మణ బాపూజీగారు హింసాకాండను ఖండించుటకు బదులు వారి ప్రకటన తెలంగాణా సోదరులను రెచ్చగొట్టే విధముగా యువజనులకు ఎంతో విచారిస్తూ యున్నాము.

ఇప్పటికైనా బాధ్యతగల మంత్రులు, శాసన సభ్యులు అందరు కల్లోలిత ప్రాంతములలో పర్యటించి ఆంధ్రప్రదేశ్ సమైకృతకాపాడ వలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము.

(సంతకాలు) ఆంధ్ర విశ్వవిద్యాలయప్రాంత విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గం.

• • •

జనసంబంధ శాఖమంత్రి ప్రకటన

ఆర్యా,

ఫిబ్రవరి 2న శ్రీ కాసాని వార్తావిమర్శిస్తూ కొండా లక్ష్మణబాపూజీగారు వ్రాసినట్టు వంటిది ఆంధ్రపత్రికలో చూసి చాలామంది ఆంధ్రులకు ఆశ్చర్యకరముగా ఉండుటకు సందేహము లేదు. ఆంధ్రలో తెలంగాణావార్తా కూడా ఆంధ్రులు హింసించుచున్నట్లు, అది కాకానివార్కి తెలియదని వ్రాసినారు. తెలంగాణా వార్తా ఆంధ్రులు ఆంధ్రలో హింసించుచున్నట్లు, కాకాని వారికే కాదు ఏ ఆంధ్రునికి తెలియదు. ఇప్పటివరకూ జరిగిన దాడులాలు ఆంధ్రులపై తెలంగాణా వారు జరిపించినట్లు ప్రత్యక్షంగా ప్రతి మనుషుడికి తెలుసు. తెలంగాణానుంచి విజయవాడ, రాజమండ్రి చేరిన ఆంధ్రులు ఎంతమంది. యిక్కడనుంచి తెలంగాణా పోయిన తెలంగాణావారు ఎంత మంది? తెలంగాణాలోనివిలువదీడలేక బ్రతుకుకొరకై ఆశ వదలి వలసపోవుచూ ఉన్నవారు ఎంత మంది. ఆంధ్రనుంచి తెలంగాణావారు ఎవరూ వెళ్లిపోయినట్లు యిప్పటికి వీవార్తలు రాలేదు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం తెలంగాణా వారి దవుర్జన్య చర్యలకు చిరస్మరణీయులు డి ప్యూటీ సర్వేయరు రంగాచార్యులు గారే. కాకానివార్తా విమర్శించే ముందు కొండాలక్ష్మణ బాపూజీ గారు కొంత తొందరపడినట్లు నేను భావిస్తున్నాను.

(రాజమండ్రి) —టి. సూర్యనారాయణ.

—:o:—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: లాహోర్‌కు 30 మైళ్ళ దూరంలో రయివిన్ స్టేషన్‌వద్ద రైలు, బస్సు ఢీకొనడంతో 29 మంది మరణించారని, మరి పెక్కుమంది గాయపడ్డారని పాకిస్తాన్ రేడియో నిన్న సాయంకాలం తెలియజేసింది.

దినఫలం

6_2_1969 గురువారం

శా. సం. 1890 మాఘమాసం 17

మేషం

మీకు ఖుష్టంలేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసివస్తుంది. వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. అధికవ్యయం జరుగుతుంది. అశ్వినీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగాచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసినడబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. కృత్తికానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మిథునం

కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బంది కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆర్ద్రానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సుడుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. అశ్లేషానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. రావలసినడబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. పుబ్బానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కన్య

వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగావ్యవహరించడం అవసరం.

తుల

అన్ని వ్యవహారాల్లోను ఆచితూచి కదలడం యేర్పడతాయి. మాటాలాడు వస్తువులు పోయే ప్రమాదంఉంది. అధికవ్యయం జరుగుతుంది పుణ్యకార్యాలు చేస్తారు. స్వాతి నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. అనూరాధా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

ఆదాయంమాట యెలాగఉన్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పూర్వాషాఢా నక్షత్రజాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మకరం

ఇతరులకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. ఉత్తరాషాఢానక్షత్ర జాతకులకుమాత్రం బాగా ఉండదు.

కుంభం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసంచేయడానికి ప్రయత్నిస్తారు. సాహసములో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది. శతభిషానక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలపడుతున్నట్లుగా కనిపిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. రేవతీనక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

—పు హెచ్

తుపాకి ధర్మం 14

రచన: శ్రీ హరీ విషప్

విద్వేషపు లోయ

డిల్లాన్:— సరే. నేను చేయగలిగిందేమో చేస్తాను. మొదట మనం ఏం చేయాలంటే, ఆ వస్తువు మంద వున్నదా లేదా, ఆ మంద కనుమల దగ్గరికి వచ్చేప్పటికి మనం అక్కడ వుండాలి.

లాంగ్:— అట్లాగే వాయనా, అదెక్కడ వుంటో, చెబుతాను.

రెండురోజులు గడిచాయి.

ఒకడు:— ఇదేమిటోయ్, ఏం గొర్రెలు! ఏం గొర్రెలు! వేలకొద్దీ వచ్చి పడుతున్నాయి!

వాడు ఒక ఆరడుగుల వాడు. ఈ వార్తను పుచ్చుకొని బయలుదేరాడు.

ఆంధ్రులు రక్షణకు ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5: తెలంగాణా ప్రాంతంలోని బ్యాంకులలో పని చేస్తున్న ఆంధ్ర ఉద్యోగులను బాధలకు గురి చేస్తున్నారనే వార్తల పట్ల ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గం ఒక తీర్మానంలో ఆందోళన వ్యక్తం చేసింది.

కార్యవర్గం మొన్న సమాఖ్య కార్యాలయములో సమావేశమై పై తీర్మానం ఆమోదించింది. ఏ బ్యాంకులో పని చేస్తున్నా ఏ చోట పని చేస్తున్నా స్థానికంగా వుండే అచ్చటి ప్రజల సూత్రమే బ్యాంకు ఉద్యోగులు సేవ చేస్తారు, తెలంగాణా సిబ్బందికి రక్షణలు తొలగాలనే వాదనను పూర్తిగా మేము నమ్మిస్తున్నాము. అఖిలభారత సంస్థలలో పని చేస్తున్న మేము దేశంలో బ్యాంకు వున్నచోట పక్కకి డిటెలువా ఏరే జరిపి చేయబడే ఆందోళన వున్నది. బ్యాంకు ఉద్యోగులు అన్నిభాషా ప్రాంతాలకు చెందిన వారు వుంటారు. దేశంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే విషయములో ప్రజలకు మా ఎల్లప్పుడు ఎప్పుడూ వుంటుంది. పోటీల మధ్య హింసాదోరణి కూడదని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఏలూరు న్యాయవాదుల సంఘం నిరసన

ఏలూరు, ఫిబ్రవరి 5: ఏలూరు న్యాయవాదుల సంఘంవారు ఈ ఉదయం శ్రీ జి. రామమోహనరావు అధ్యక్షతన సమావేశమై తెలంగాణా ప్రాంతంలో ఆంధ్రులపై సంఘటితక శక్తులు జరుపుచున్న హింసాకాండను తీవ్రముగా ఖండిస్తూ, అట్టి వారి ధనప్రాణాలకు ప్రభుత్వం తగిన రక్షణ యివ్వలేక పోయినందుకు విచారిస్తూ, వెంటనే తగిన రక్షణ యివ్వవలసిందిగా తీర్మానించారు.

ఈ అత్యవసరపరిస్థితిలో ప్రభుత్వం పరిగణనలోకి పోయినందున, వెంటనే ప్రభుత్వాన్ని రద్దుచేసి, అధ్యక్షుని పరిపాలన ప్రవేశ పెట్టవలసిందిగాకోరు జున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలందరూ తామొకే కుటుంబముగా నివారమని భావించవలసిందనీ, పేద్దాలు దోరణులకు విడనాడవలసిందని కోరారు.

ఈ ఆందోళనకు హింసాకాండకు కారకులతో వెంటనే నిష్పక్షిక్షమైన విచారణ జరిపించి దోషులను శిక్షించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నారు. ప్రజలందరూ వెంటనే హింసాచారులను ఎదుర్కొని శాంతిని స్థాపించవలసిందిగా కోరబడ్డారు.

ఈ తీర్మానములకనుగుణ్యముగా న్యాయవాదులందరూ ఈ రోజు కోర్టులకు హాజరు కాకుండుటకు తీర్మానించుకుని, ఆ విధంగా హాజరుకాలేదు. అప్పటికప్పుడు రు 55— వసూలుచేసి శరణార్థుల సహాయంనిమిత్తం విజయవాడ న్యాయవాద సంఘంవారికి పంపారు. (స్వ.వి.)

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 5: పట్టణంలోని రైస్ మిల్లులు, థియేటర్లు, స్టేట్‌బ్యాంకు మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టులు, సి. టి. ఓ. ఆఫీసు, పోస్టాఫీసు మొదలగు ప్రభుత్వకచేరీలు ఆర్. టి. సి. రిక్షా, ప్రయాణ సర్వీసులు యావత్తు వ్యాపార దుకాణములు కాలేజీ, హైస్కూళ్లు, ఎట్టి కార్యకలాపాలూ లేకుండా మొన్న మూసివేశారు.

ఇవటి విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ యం. వెంకటేశ్వరరావు నడిపిన విద్యార్థి బృందాలు, బజారులలో వూరేగింపు నడిపి, ఆఫీసులు, దుకాణాలు మూసివేయించారు. "తెలంగాణా"లో జరుగుచున్న అక్రమాలను ఆరికట్టాలి" శాసన సభ్యులు సహా, బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం రాజీనామా చేసి ప్రజలకోసి రావాలి" ఆంధ్రులకు రక్షణలను తక్షణం కల్పించి, శాంతి భద్రతలు కాపాడే ప్రభుత్వం కావాలి" అనే నినాదాలతో, అట్ట బోర్డులతో విద్యార్థులు పట్టణ వీధులలో ప్రదర్శనలు జరిపారు.

హైస్కూళ్లు, కళాశాలలు మూయుగడువు పూర్తి అయినప్పటికీ, విద్యార్థులు యింకనూ సమ్మె చేయుటకు తీర్మానించారు. సెక్షన్ 30 ని అనుసరించిన పోలీసు నిషేధ ఉత్తర్వులు అమలులో వున్నవి. సా. 46, 422:— ప్యాసింజర్ రైళ్లను ఒక్కొక్క గంట నిలుపు చేశారు. ప్రత్యేక పోలీసు శకటాలు గస్తీతిరుగుతున్నాయి.

సత్తెనపల్లి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 5: సత్తెనపల్లి విద్యార్థుల నాయకత్వాన నాలుగువేల మందితో వూరేగింపు జరిగింది. వూర్తి హర్తాల్ జరిగింది. విద్యార్థుల నాయకత్వమున బహిరంగ సభ జరిగింది. బహిరంగసభలో గద్దె భుజంగరావు 2. రవీంద్ర, బాబు కోటిరెడ్డి, టి. పి. కళ్యాణి కె. బాబురావు, ఒ. చెన్నకేశవరావు తదితర విద్యార్థులు తెలంగాణాలో జరుగు అత్యాచారములు బహిర్గతము చేయుచూ మాట్లాడారు. తదుపరి ప్రముఖులు వెలుగూరి వెంకటేశ్వర్లు విద్యార్థులు చేయుచున్న ఉద్యమమును బలపరుస్తూ మాట్లాడారు. పోలూరు హనుమంతరావు కూడా ప్రసంగించారు.

ఉండి లో హర్తాళ్

ఆకివీడు, ఫిబ్రవరి 5: ఇప్పటికి 6 మైళ్ల దూరంలో వున్న ఉండి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు పెన్నిధి పూర్ణ హర్తాళ్ జరిపారు. పెద్ద వూరేగింపు జరిపి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సాయంత్రం 7 గంటలకు శ్రీ మానవరాజ అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థి నాయకులు శ్రీ ఎస్. వి. పి. ఆర్. ప్రసాద్, శ్రీ మాదెళ్ల కృష్ణమూర్తి, శ్రీ శ్రీధర పరమేశ్వరమూర్తి, రామిగుండంనుంచి వచ్చిన శ్రీ వి. రాజగోపాలరావు ప్రసంగించారు. శాసన సభ్యులు శ్రీ కె. కుసుమేశ్వరరావు కూడా మాట్లాడారు. తెలంగాణాలో జరుగుచున్న అక్రమాలకు తమ పూర్తి నిరసనతెలియ జేశారు.

ఎస్. పి. ఎల్. శ్రీ కంది చినవెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

సభకు సుమారు 15 వందల మంది హాజరయ్యారు.

చినగంజాంలో

చినగంజాం, ఫిబ్రవరి 5: ఇచ్చట విద్యార్థులు సమావేశంజరిపి తెలంగాణాలో సజీవంగా దహనంచేయబడిన ఆంధ్రవిద్యార్థి శ్రీ రంగారావు వారి మృతికి సంతాపంతెలిపారు. సమావేశానికి యర్రమాసు రవికుమార్ అధ్యక్షతవహించారు.

గ్రామంలో ఐక్య విద్యార్థి కార్యాచరణ సంఘం, ప్రాథమికపాఠశాల విద్యార్థులు, పన్నగంజాం శివారు సోపిరాల ప్రాథమిక విద్యార్థులు ఆంధ్రుల హక్కుల రక్షణకొరకు గొప్ప వూరేగింపులు శాంతియుతంగా జరిపారు.

తాడేపల్లిగూడెం న్యాయవాదుల నిరసన

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 5: ఇటీవల ఎస్సెస్సెల్సీ సమావేశమై తెలంగాణలోని దౌష్ట్యచర్యలకు విచారమును తెలిపి, అందరు గురి అయినవారికి సానుభూతిని తెలిపారు. దేశ భక్తుడు, సమర్థ రాజకీయవేత్త, తమిళనాడు ముఖ్యమంత్రి అన్నాదురై మరణమునకు సంతాపమును తెలిపారు.

తెలంగాణాలో ఉద్యోగిత్యాన్నున్న ఆంధ్రులకు తమ్మి అవసర రక్షణలు, యివ్వా అన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 5: శ్రీ అన్నాదురై మృతికి సంతాపాన్ని వ్యక్తపరుస్తూ, హైదరాబాద్ డి. ఎం. కె. పార్టీ ఒక తీర్మానం చేసింది. అన్నాదురై కుటుంబం వారికి తమ సానుభూతిని వ్యక్తపర్చి, అన్నాదురై అంత్య క్రియలకు హాజరుకావడానికి హైదరాబాద్ పార్టీ అధ్యక్షులు శ్రీ పి. కాశీరి నిన్న మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

జనవరి 30న జరిగిన వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంలో న్యూఢిల్లీలోని రాజఘాట్‌లో పుష్ప మకుటమ్మని సమాధిపట్ల జరిగిన ప్రార్థనలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

రక్షణాచార్యుల కుటుంబానికి పరామర్శ
గన్నవరం సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

గన్నవరం, ఫిబ్రవరి 5: గన్నవరం సమితి పరిధిలోని కానుమోలు వాస్తవ్యులు అయిన శ్రీపొలిశెట్టి రంగాచార్యులు తెలంగాణాప్రాంతములో నల్లగొండలో డిప్యూటీ సర్వేయరుగా పనిచేస్తూ తెలంగాణా ఆందోళనలో నిష్కారణంగా అకాలమరణమునకు లోనైనారు. కాన మోలులో వారి కుటుంబమును సమితి అధ్యక్షులైన శ్రీ డాక్టరు. సి. ఎల్. రాయుడు గన్నవరం తహసీల్దారు శ్రీ కె.ఎస్. ఏ యస్ శ్రీ మూర్తి యస్.జి.సి. కార్యదర్శి, సం.హరినారాయణ, గన్నవరం ఎంప్లాయిస్ స్టోర్సు పాలక వర్గము వారు మూలి పరామర్శించారు.

ఎంప్లాయిస్ స్టోర్సు తరపున ఆ కుటుంబమునకు రు. 50 — విలువగలిగిన తహసీల్దారుగారి ద్వారా అందచేశారు. ఆ కుటుంబమునకు భూపరిహారములు యిచ్చి తోడ్పడవలసిందిగా గన్నవరం సమితి అధ్యక్షులు డాక్టరు సి. ఎల్. రాయుడు విజ్ఞప్తి చేస్తున్నారు.

తణుకులో సంబరం

తణుకు, ఫిబ్రవరి 5: తణుకు ఎన్. జి.ఒ. సంఘసమావేశములోనల్లగొండజిల్లాలోడ్యూటీ సర్వేయర్ శ్రీ రంగాచార్యులను పెట్రోలు పోసితగులపెట్టిన ఉదంతానికి తమ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి అందజేస్తూ, తెలంగాణా దవుర్జన్యవాదుల బారినుండి తెలంగాణాలో పనిచేసే ఆంధ్రోద్యోగులను రక్షించలేని ప్రభుత్వం అసమర్థతను గర్హిస్తూ తీర్మానించారు.

తణుకుబస్టాండులో తణుకు విద్యార్థుల తాడేపల్లిగూడెం, భీమవరంనుండి వచ్చిన విద్యార్థులు ఆంధ్రోద్యోగులరక్షణకొరకు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు. ఆచేకదన్నులను తెలంగాణా దవుర్జన్యాలకు నిరసనగా నిలిపివేశారు.

సర్వే. ల్యాండు రికార్డుల ఎన్. జి. ఒల సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

ఏలూరు, ఫిబ్రవరి 5: నల్గొండలో పనిచేస్తున్న డిప్యూటీ సర్వేయర్ శ్రీ రంగాచార్యుల పజీవదహన వృత్తాంతం ఎల్లరకు తెలిసిదేనని ఆయనకు వృద్ధతల్లి, భార్య, నలుగురు పసిబాలురు సంతానం కలరని ఎ. పి. సర్వే, లాండ్సురికార్డుల ఎన్. జి. ఒ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఆంజనేయులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన ఆ ప్రకటనలో యింకా యిలా పేర్కొన్నారు:

శ్రీ రంగాచార్యులు కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా కానుమోలు నివాసి కుటుంబ సభ్యులంతా శ్రీ రంగాచార్యుల ఆర్జనమీద ఆధారపడిఉన్నవారు.

రంగాచార్యుల కుటుంబానికి సాధ్యమైనంతవరకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రతివారు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

విరాళాలను ఈ దిగువ అడ్రసుకువంపవలసిందిగా కోరారు. జి. నరసింహమూర్తి, కోశాధికారి ఎ. డి. సర్వే, లాండ్సురికార్డుల ఎన్. జి. ఒల సంఘం, రామచంద్రరావుపేట, ఏలూరు (పశ్చిమగోదావరి జిల్లా)

గుంటూరు పారిశ్రామిక వాటిక
శ్రీ ఐ. జె. నాయుడు ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 5: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పారిశ్రామికవేత్తలు విశేషంగా కృషిచేయాలని డెప్యూటీ సర్వేయర్, పంచాయతీరాజ్ కమీషనర్ శ్రీ ఐ. జె. నాయుడు సెలవిచ్చారు. ఇక్కడ ప్రైవేట్ పారిశ్రామికవాటికలో అద్దాలు, విండ్‌స్క్రీన్స్ ఇండస్ట్రీస్‌వారి రెండవ విభాగానికి శ్రీ నాయుడు ప్రారంభోత్సవంచేస్తూ పారిశ్రామికవాటిక సాధించిన ప్రగతిని ప్రశంసించారు. ఈ పారిశ్రామిక వాటికలో 16 విభాగములు పనిచేస్తున్నవి. పెయింట్సు, ఫెన్సింగ్ తీగలు, కర్రసామగ్రి, స్క్రూలు, స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు మొదలైనవి ఇక్కడ ఉత్పత్తి చేస్తున్నారు. రెండువందలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఏటా రు. 25 లక్షల విలువగల వస్తువులు తయారు అవుతున్నాయి.

మిర్రర్స్, విండ్‌స్క్రీన్స్ విభాగం అధిపతి శ్రీ వనమా సత్యనారాయణ స్వాగతం చెప్పారు. సభకు కలెక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం కలుగజేసే సదుపాయములు వినియోగించుకొని జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికిగల అవకాశాలను ఆయన వివరించారు.

పారిశ్రామికవాటిక అధ్యక్షులు శ్రీ ఏ. వాసుదేవరావు, జిల్లాఖుమరిపారిశ్రామికులసంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. వాణిజ్యపరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఏం. రాధాకృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు.

ఎల్. వి. ఆర్. సన్స్ క్లబ్

గుంటూరు ఎల్. వి. ఆర్. సన్స్‌క్లబ్‌కు 19వ తేదీన జరిగిన ఎన్నికల్లో ఈ క్రింది కార్యనిర్వాహకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్వశ్రీ చేబ్రోలు హనుమయ్య (అధ్యక్షుడు) ఆలపాటి నాగయ్య(ఉపాధ్యక్షుడు),నంకా పూర్ణచంద్రరావు, లంకా బ్రహ్మయ్య(కార్యదర్శులు) ఎం. వెంకటేశ్వరరావు, మునగల సుబ్రహ్మణ్యం, జి. శివారెడ్డి, సి.హెచ్. రామలింగేశ్వరరావు, బొడ్డుపల్లి సోమయాజులు, మద్ది జవహర్‌లాల్ (కార్యవర్గ సభ్యులు).

జనసంఘ నిధిసేకరణ

గుంటూరు పట్టణ జనసంఘం కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీ వేదాంతం కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఫిబ్రవరి 11 నుంచి 16 వ తేదీవరకు స్వర్గీయ దీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతి ఉత్సవాలు జరిపాలని నిర్ణయించారు.

భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజపాయి మార్చినెలలో ఇక్కడకు వచ్చినప్పుడు జిల్లాతరపున లక్షరూపాయలు నిధి సమర్పించడానికి నిర్ణయించారు. శాసనమండలి సభ్యులు శ్రీ జాబూడి యిబ నారాయణ, రాష్ట్ర జనసంఘం సహాయ సంఘటనా కార్యదర్శి శ్రీ కొర్లిపర్తి వెంకటేశ్వర్లు, బల్దాపార్టీ కార్యదర్శి శ్రీ కర్నపూడి రాఘవరావు, పట్టణ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వనమా పూర్ణచంద్రరావు గారలు పార్టీనిధి సేకరణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు.

— — o — —

గుంటూరులో మహాలక్ష్మి పటన మందిరం

గుంటూరు, ఫిబ్రవరి 5: బ్రాడీపేటలో మహాలక్ష్మి నిలయమందిరం 37 వ వార్షికోత్సవం జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి ఎం. శ్యామలా సింగలూరిల్లం అధ్యక్షతన జరిగింది.

బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. సర్వ సభ్య సమావేశం జరిగింది. శ్రీమతి వి. లక్ష్మి నరసమ్మ కార్యదర్శి నివేదిక సమర్పించారు. సర్వసభ్య సమావేశానికి శ్రీమతి శారదాంబ అధ్యక్షత వహించారు. ఈ క్రింది వారిని నూతన కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షురాలు: శ్రీమతి కొండా పార్వతీదేవి, ఉపాధ్యక్షురాలు : శ్రీమతి శారదాంబ, కార్యదర్శిని: కుమారి బి. అన్నపూర్ణ, సహాయ కార్యదర్శిని కుమారి డి. వి. నిరవధి, కోశాధికారిణి: శ్రీమతి ఇ. పద్మ, సభ్యులు : శ్రీమతి మంజులాదేవి పాపిశెట్టి, శ్రీమతి ఎల్లంరాజు శ్యామలాదేవి, కుమారి నడింపల్లి రాణి, శ్రీమతి వి. లక్ష్మి నరసమ్మ, శ్రీమతి ఎం. సూర్యకుమారి, శ్రీమతి ఎ. సూర్యప్రభావతి.

రాష్ట్రవ్యాపితంగా గాంధీ వర్ధంతి

విజయవాడ, ఫిబ్రవరి5: జనవరి 30వ తేదీన గాంధీజీ వర్ధంతిసభలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో జరిగాయి. బాపూజీ గుణ విశేషాలను ప్రస్తుతిస్తూ బహిరంగసభలలో నాయకులు. పెద్దలు ఉపన్యసించారు.

తాడేపల్లిగూడెంలో

గాంధీజీ వర్ధంతి జరిగింది. సూత్రయజ్ఞం జరిపారు.

పెంటపాడులో

శ్రీ ఇ. సంజీవరావు అధ్యక్షతన గాంధిజీ స్మారక సభ జరిగింది. శ్రీ పి. సుబ్బారాయుడు, శ్రీ ఎం. సి. హెచ్. శివరామయ్యలు సభా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ పి. శ్రీరాములు వందన సమర్పణ చేశారు.

గూడెం

పెద్దపాడు పంచాయతీ సమితికి చెందిన గూడెం గ్రామంలో హరిజనదినోత్సవం గాంధిజీ నిర్యాణోత్సవం జరిపారు. యీ సందర్భంగా నిర్వాహకులైన సభలలో పెద్దలు ప్రసంగించారు.

కూచిపూడి

జనవరి 30వ తేదీన ఇక్కడ హరిజన దినోత్సవం జరిగింది. సభకు బి. డి. ఒ శ్రీ టి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ బి. అర్జున్‌పాల్, ఎం. శోభనాద్రి ప్రసంగించారు. శ్రీ తాతా వెంకటస్వామి బహుమతి ప్రదానం చేశారు.

వేములపల్లి

మొవ్వ సమితి వేములపల్లి గ్రామములో ప్రజల సహకారముతో గాంధి శతజయంతి సందర్భమున రు. 1300 —ల వ్యయముతో నిర్మించిన 'గాంధిజీమందిరానికి' సమితి అధ్యక్షులు శ్రీ తాతా వెంకటస్వామి గాంధిజీ 21 వ నిర్యాణ వార్షిక దినోత్సవమున ప్రారంభోత్సవము చేశారు. సర్‌పంచ్ శ్రీ సూర్యదేవర భాస్కరరావు కృషిని యీ సందర్భమున జరిగిన సభలో పలువురు అభినందించుతూ కొనియాడారు. బి. డి. ఒ. శ్రీ తాడేపల్లి వెంకటేశ్వరరావు, శ్రీయుతులు బి. అర్జున్ పాల్, కోటేశ్వరరావు, బాలకృష్ణమూర్తిలు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరామచంద్రమూర్తి వందనసమర్పణ చేశారు.

బాపట్ల

జనవరి 28 నుంచి 30 వ తేదీవరకు స్థానిక రోటరీక్లబ్, భారతప్రభుత్వ క్షేత్రప్రచారశాఖ అధికారి గుంటూరువారి ఆధ్వర్యంలో గాంధిజీ శతజయంతి ఉత్సవాలు జరిగాయి.

శ్రీ వెంగళూడి దక్షిణామూర్తి, శ్రీ వెన్నకంటి రాఘవయ్య, శ్రీ బెందపూడి నారాయణరావు, శ్రీ బి. ఎస్. బి. సోమయాజులు, పట్ల మూడి సీతారామరావు, శ్రీ ఎస్. జె. బాషా, శ్రీమతి మల్లాది వెంకటసుబ్బమ్మ ప్రభృతులు పై కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు.

శ్రీ ఇప్పా చంద్రమౌళి, శ్రీ బందా సీతాచంద్రమౌళి, శ్రీ ఎం.శివరామకృష్ణరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

గుంటూరు

గుంటూరు జిల్లా శత జయంత్యుత్సవ సహకారసంఘం తరపున గాంధిసప్తాహం జరిపారు. మహాత్ముని ఆశయాలను ప్రచారం చేయడానికి పేటలో పర్యటనా కార్యక్రమం జరిగింది.

నందిగామ

కొలంగిపురం సమితిలోని నందిగామ గ్రామంలో జనవరి 30 వ తేదీన హరిజన దినోత్సవం జరిగింది. శ్రీ ఆళ్ల నాగమల్లు అధ్యక్షతన హరిజనవాడలో పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బహిరంగసభలో పలువురు వక్తలు, ప్రసంగించారు.

తుమ్మలపాలెం

గాంధిజీ శతజయంతి సందర్భంగా జనవరి 30వ తేదీన తుమ్మలపాలెం సమితిలోని గూడూరువారిపాలెంలో హరిజనవాడలో ఒక ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. శాసనసభ్యులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ పోలిన వీరరాఘవరావు, శ్రీ ఆలపాటి సుబ్బారావు, శ్రీ కోడి సుబ్బారావు, శ్రీ కోడి కోటయ్యలు పాఠశాలకు అయిదువందల రూపాయల విరాళం యిస్తదానికి అంగీకరించారు.

గంట్యాడ

గంట్యాడ పంచాయతీ సమితి కార్యాలయంలోను, పాఠశాలలలోను, గ్రామాలలోను గాంధిజీతజయంతి ఉత్సవాలు జరిగాయి సమాజపు చిత్రపటాన్ని పూలదండలు వేశారు. జాతీయపతాకమును ఆవిష్కరించారు. గంట్యాడ, సింగుపాడ గ్రామాలలో హరిజన దినోత్సవం జరిగింది.

గాంధీజీ బోధనలు అనుసరణీయమైనవి
సి. డి దేశముఖ్ విజ్ఞప్తి

కొత్తగూడెం, ఫిబ్రవరి 5 : మహాత్మా గాంధీజీ సిద్ధాంతాలు అనుసరణీయములని, వాటిని అనుసరిస్తే మానవాళికి మనుగడ గలదని శ్రీ సి.డి. దేశముఖ్ ఇక్కడ పేర్కొన్నారు.

గాంధి సూక్తిముక్తావళి అనే గ్రంథాన్ని తాము రచించామని ఆయన పేర్కొన్నారు.

భగవంతుడే సత్యమని గాంధిజీ విశ్వసించి నట్లుగా ఆయన పేర్కొన్నారు.

గాంధిజీ శత జయంత్యుత్సవ జిల్లా సంఘంవారు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. జిల్లా కలెక్టరు శ్రీ ప్రేమ్‌రాజ మాథూరి అధ్యక్షత వహించారు. శ్రీ ఎం.ఆర్.కె.చౌదరిస్వాగతంచెప్పారు. శ్రీమతి దుర్గాబాయ్‌దేశముఖ్‌కూడా ప్రసంగించారు. మహాత్మాగాంధి బోధనలను అనుసరించవలసిందిగా ఆమె విజ్ఞప్తిచేశారు.

శాసనసభలో సభ్యురాలు శ్రీమతి వాణి రామారావు వందనసమర్పణ చేశారు.

శ్రీయుతులు చేకూరి కాశయ్య, ఎన్.జనార్దనరావు, ఆర్. వినాయక్, వి.ఎల్. కర్వాండే, ఎస్. సోమరాజు, ఎస్. భాస్కరరావు ప్రభృతులు సమావేశానికి హాజరయినారు.

—— :o: ——

గుడివాడలో త్యాగరాజ వర్ధంతి

గుడివాడ ఫిబ్రవరి 5: స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయములో త్యాగరాజ స్వామి వారి వింశతి వర్ధంత్యుత్సవములు జరిగాయి.

ఈ ఉత్సవములో సంగీత విద్వాంసులు శ్రీయుతులు ముక్కు సదాశివశాస్త్రి కుమారి శ్రీ రంగం గోపాలరత్నం ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యం ప్రభృతులు పాల్గొన్నారు.

చివరి రోజున శ్రీ చింతా సీతారామాంజనేయులు ఔన్య బృందముచే భజనవాట్నము ఏర్పాటు చేయబడినది. శ్రీ టి. ఎస్. ఆర్. ఆంజనేయులు వందన సమర్పణ చేశారు.

శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ధర్మకర్త శ్రీ కటారి సత్యనారాయణరావు ఈ ఉత్సవములనిర్వాహకు తగుసహకారము యీ దేవాలయ ఆవరణ యిచ్చినందుకు కృతజ్ఞతలెలియజేశారు.

శ్రీ పుల్లాది కృష్ణమూర్తిని కార్యదర్శిగా కో—ఆప్టు చేసుకొన్నారు.

పబ్లిక్ పరీక్షల నిర్వహణ
బందరు ఉపాధ్యాయ సంఘం సూచన

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 5: విద్యార్థులు తాము చదువుతున్న పాటశాలల్లోనే పరీక్షలు వ్రాయాలని, ఆ పాటశాల ఉపాధ్యాయులనే పరీక్షలకు పర్యవేక్షకులుగా నియమించటం అవసరమని, యిందువల్ల కాపీచేసే విద్యార్థులను, దవర్తన్య చర్యలకు దిగే విద్యార్థులను సులభంగా గుర్తించటానికి వీలుండటమేగాక, ప్రభుత్వమునకు ఆర్థికంగా లాభకరమని ప్రభుత్వానికి సూచిస్తూ, స్థానిక సిటీ బోర్డు అసోసియేషను తీర్మానించింది.

సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. వి. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

పై సూచన అమలు చేయుటానికి ఏవైనా సాంకేతిక యిబ్బందులుంటే, పరీక్షలకు పర్యవేక్షకులుగా రక్షకభటులనే నియమించి పరీక్షలు ప్రభుత్వమే నిర్వహించాలన్న ప్రత్యామ్నాయ సూచన కూడా వీరు చేశారు.

పర్యవేక్షకులుగా పనిచేసిన ఉపాధ్యాయులకు రావలసిన ప్రతిఫలం బకాయిలు వెంటనే యివ్వించాలని మరో తీర్మానంలో కోరారు.

పబ్లిక్ పరీక్షలో పర్యవేక్షకులుగా వెళ్ళు ఉపాధ్యాయులపై జరుగుతున్న దవర్తన్యాలను, ప్రభుత్వ విస్సాయితను, అలవెన్సుల మంజూరులో జరిగే జాప్యాన్ని గురించి సర్వశ్రీ దేవరకొండ సనత్‌కుమార్‌శర్మ, మల్లాప్రగడ శ్రీ రంగారావు, పుణ్యమూర్తుల శరభరాజు ప్రసంగించారు. (స్వ.వి.)

— — :o: — —

ఎలిచెట్లు దిబ్బ పంపింగ్ పథకం
పరిశీలనకు ఇంజనీర్ల రాక

అవనిగడ్డ, ఫిబ్రవరి 5 : ఎలిచెట్ల దిబ్బ పంపింగ్ స్కీము వెంటనే మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఎలిచెట్ల దిబ్బరైతుల సభలో తీర్మానించారు.

సభకు కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ పిండదలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహించారు.

ఇన్‌వెస్టిగేషన్ ఎస్టిమేట్ యింజనీరు శ్రీ నరశింహమూర్తి, అసిస్టెంటు యింజనీరు శ్రీ నాగేష్, బ్లాక్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మద్ది వెంకట్రామయ్య, పిండదలి వెంకటకృష్ణారావు పై ప్రాంతంవెళ్ళి పథకం అంచనాలు పరిశీలించారు.

1600 ఎకరాల సాగుకు 4 లక్షల రూపాయల అంచనా రూపొందించబడింది. కాల్వల క్రింద 31 ఎకరాల భూమి పోతుంది గనుక ఆ భూమికి సొమ్ము యిచ్చే బదులుగా ప్రభుత్వ భూమి ఏర్పాటయితే తీసుకునేందుకు రైతులు అంగీకరించారు.

రెండు కాలువలు చీలే ప్రాంతములో 50 ఎకరాల చెరువు రిజర్వాయరును వుండటం అవసరమని అధికారులకు సూచించబడింది.

శ్రీ కృష్ణారావు రైతుల సభలో ప్రసంగిస్తూ, లుబ్బుడు చిన్న రైతులు ఎదుర్కొన్న బాధలు ఈ సంపింగ్ స్కీము అమలు జరిగితే తరగిపోవని, రైతులంతా క్షేమంగా కృషి చేసి ఈ స్కీము త్వరలో తెచ్చుకొనుటకు ప్రయత్నించాలని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ నరసింహమూర్తి తన అంచనాల నివేదిక త్వరలో ప్రభుత్వానికి సంపుతామని చెప్పారు. (స్వ.వి.)

— — :o: — —

కుమ్మరిపాలెంలో అగ్నిప్రమాదం

విజయవాడ, ఫిబ్రవరి 5: నిన్నటి సాయంత్రం సుమారు 4 గంటల ప్రాంతంలో గట్టు వెనుకగల కుమ్మరిపాలెంలో ఒక రెండునిట్టాళ్ళ పాక అగ్నిప్రమాదానికి గురయింది. అగ్నిమాపకదళంవారు శ్రీ టి. ఎస్. జయవిజయరావు ఆధ్వర్యాన రెండు ఇంజన్‌లతోవెళ్ళి మంటలను ఆర్పివేశారు.

ఉద్యోగులు కావలెను

18—35 వయస్సు మెట్రిక్ లోపువారు రు 120, ఏ. యు. పి. వారు రు 140 ఆపై వారు రు 160 పైన విశాఖ, కాకినాడ, విజయవాడ,తెనాలి,బెజ్వాడ,చిత్తూరు,అనంతపూర్,కడప, కర్నూలు, హైదరాబాద్,మరియు కొన్నినగరాల్లో ఏజంట్లుగాకావాలి.దరఖాస్తుతో అడ్రస్ వ్రాసిన 20పైసల కవర్ పేర్కొని "జిజ్ఞాస" ప్రభుత్వం గుంటూరు—1కు వేది 28-2-69న, లోగా పోస్టులో పంపితే రాలుపొందిన 15-3-69వ, లోగా నియమింపబడినవారికి పంపుకోబడును.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింద పూర్తి అడ్రసులు దినపత్రిక, సచిత్ర పత్రికా ఏజెంటు భారతులు వారి స్వంత బాధ్యతపై ఇక్కడ యింటింటికి పూర్తి పేపరు వెయుటకు కావలెను.

ఊరు	జిల్లా
తు.	తూర్పు గోదావరి
కోటపూర్ల	విశాఖపట్నం
మువగాల	నల్గొండ
మేనేజరు,	ఆంధ్రపత్రిక

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ. 7.00 మ. 1.50, సా. 7.00. ఆంగ్ల

"తెలంగాణా హక్కుల రక్షణ ఆందోళన సక్రమమైనదే"

శ్రీ కె. అచ్యుతరెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పుడు అందుకు ప్రాతిపదికగా నెహ్రూ అజాద్, పంతులు అగ్ర నాయకుల సూచనపై ఇరువైపు పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని, తెలంగాణా ప్రయోజనాల రక్షణకు ఇవ్వబడిన హామీలను, విస్మరించరాదనీ, ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిని నిష్పక్షపాత దృష్టితో పరిశీలించవలసివున్నదనీ, తెలంగాణా ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షులు శాసన సభ్యులు అయిన శ్రీ కె. అచ్యుతరెడ్డి నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత ఆందోళన పరిస్థితులలో 30 ఏళ్లుగా రాజకీయ రంగంలో సేవచేస్తున్న తాను చూస్తూ మిన్నకుండటం బాధ్యతారహితంగా భావిస్తున్నానని, పూరుకొని వుండటం తమ అంతరాత్మకు కూడా ద్రోహం చేసినట్లు కాగలదని కూడా శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణాకు ఇవ్వబడిన హామీలను గుర్తించుకోవలసి వున్నది. తెలంగాణా హక్కులు కాపాడుటకు ప్రాంతీయ సంఘం ఏర్పాటు చేయబడింది. తెలంగాణా హక్కుల రక్షణలు అనేది తెలంగాణాకు ఇవ్వబడిన ఏదో పెద్ద వరంగాను, ఒరిగింపుగాను పరిగణించరాదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణానికి తెలంగాణా హక్కుల రక్షణలు తప్పనిసరి అన్నవి, మూలహేతువు, ప్రాతిపదిక అనే విషయం గుర్తించుకోవాలని ఆయన అన్నారు.

12 ఏండ్లు జరిగిన మీదట ఇప్పుడు ఇదా ఆ రోజుల్లో వున్న అనుమానాలు, భయాలు అప్పటికంటే ఉధృతంగా విస్తృతంగా వ్యక్తం కావటం విచారం కల్గిస్తున్నది, అని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత ఆందోళన వెనుక రాజకీయ ప్రయోజనం ఏమీలేదు. ఆందోళన సహజంగా పెల్లుబికింది. విద్యార్థులు ఈ ఆందోళన ప్రారంభించారనేమాట పూర్తిగా యథార్థం.

అయితే, ప్రాంతం మొత్తంలో అన్ని మారు మూలలకూ ఈ ఆందోళన ప్రాకింది. హక్కుల రక్షణకు అని ప్రారంభమయిన ఆందోళన అఖిలపక్ష సమావేశం రక్షణల అమలు గురించి హామీ ఇచ్చినా, "ప్రత్యేక తెలంగాణా" కావాలనే ఉద్యమంగా రూపందాల్చింది అని పేర్కొన్నారు శ్రీ అచ్యుతరెడ్డి తమ ప్రకటనలో ఇంకా అన్నారు. బహుశా దీనికి కారణం, గడచిన 12 నెల్లలోను రక్షణల అమలు నిర్లక్ష్యం చేయబడటంవలన, ఇవి సక్రమంగా అమలు జరుగునే భావం అయి వుండవచ్చు. రాజకీయ నాయకులు ఎన్ని విధాల నచ్చ చెప్పినప్పటికి వలితం కలిగియుండలేదు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి మంచో చెడో, రాష్ట్ర నాయకత్వం ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఒక్క వ్యక్తివరంగానడుస్తున్నది. ప్రభుత్వ విధానాలు రూపొందించి, అమలు చేయుట ఒక్క వ్యక్తి నిర్ణయంమీద నడుస్తుంది. ఈ స్థితి ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నది.

ముఖ్యమంత్రి తమ ప్రకటనలో స్వలాభాపేక్ష పరులు ఆందోళనను ప్రోత్సహిస్తున్నారని అనటం ఆశ్చర్యంగా వున్నది. బాధ్యతాయుతమైన పదవిని నిర్వహిస్తు ప్రజలలో పరస్పర విశ్వాసం కల్గించవలసింది పోయి అట్టి ప్రకటనలు చేయటం అనుచితం. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ విడుదల చేసిన ప్రకటనలో పోలీసు, సైనిక సిబ్బంది ద్వారా పరిస్థితి పరిస్థితి ఏర్పడగలదనిఅన్నారు. ఇది సాధ్యంకాదు, రాష్ట్ర సమాచార శాఖ డైరెక్టరు విడుదల చేస్తున్న పత్రికా ప్రకటనలు తీసి చూస్తుంటే రజాకార్ పాలనలో చేయబడిన తప్పుడు ప్రకటనలు జ్ఞప్తికి వస్తున్నవి.

తెలంగాణా ప్రాంతానికి హక్కులరక్షణ విషయంలో అఖిలపక్ష సమావేశం చేసిన ప్రకటన ఆంధ్రుల ముఖ్యంగా సర్కార్ ప్రాంతం ప్రజల హక్కులు, ప్రయోజనాలు వివిధంగా భంగకరం అవుతాయో రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు ఆలోచించవలసివుంది. తెలంగాణాలో ఆంధ్రుల ప్రయోజనం కాపాడాలి, అనే ఉద్యమానికి ఇది ఎలా కారణం అవుతుంది ?

తెలంగాణా ఆదాయాన్ని తెలంగాణాలోనే ఖర్చు చేయాలనీ, దీనికి ప్రతి పాదికపై పరిపాలనా యంత్రాంగంలో ఉద్యోగాల నింపిణి జరగాలనీ ఆందోళన చేయటం, నేరం ఎలా అవుతుంది ?

సర్వీసు అవకాశాలు, అట్టి సర్వీసు అవకాశాలు ఏ ప్రాంతంలో ఏర్పడుతున్నవో ఆ ప్రాంతంలో నివసించేవారికి ఉద్యోగాలు దొరకాలని అనటం నేరం ఎలా అవుతుంది ?

భాష సమస్యలు అంటే పరస్పరంగా స్నేహపూర్వకంగా జరుగుతుందా లేక బలవంతంగా ఆధిపత్యం చెలాయించటమా ?

రాష్ట్రం అంటేనే ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తుల ఆధిక్యం పెరిగి, రెండవ ప్రాంతం సిబ్బందిని తిరిగి స్థానానికి నెట్టివేయటం పరిపాలనా సమస్యలకు ఏకీభవించి అవుతుందా ? అట్టి పరిస్థితి స్థిరపరిచేందుకు ఆందోళన చేయటం నేరమా ? తప్పా ? అని అడుగుతున్నా ? ఈ ప్రశ్నలు ప్రజలు, ప్రభుత్వం పరిశీలించాలి.

సమస్యలు ఆందోళన, సంఘ చిత్రోపశ్రుల లక్ష్యంలోకి పోకుండా ఆందోళనలో పాల్గొనే ప్రజలు జాగ్రత్త పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజల్లో పరస్పర విశ్వాసం, సమైక్యతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పోలీసులపైన, సైనికులపైన ఆధారపడకుండా ప్రజాస్వామ్యంలో విశ్వాసాన్ని కలిగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

—:o:—

తెలంగాణా అంత వెనుకబడలేదు

తాడేపల్లిగూడెం సభలో శాసనసభ్యుని వివరణ

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 5: ఆర్. గోయింకా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన సభకు యూరి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ తెలంగాణా వారి ద్రోహ చర్యలను ప్రభుత్వం తగు చర్య తీసికోలేకపోయింది. శాసనసభ్యులంతా యిప్పుడు దీక్షతో పని చేయాలి అన్నారు. ఆంధ్రలోని తెలంగాణా ఉద్యోగులను గౌరవించాలన్నారు. విద్యార్థులను వారి శాంతియుత ఉద్యమ కార్యక్రమాన్ని అభినందించారు.

విద్యార్థిసంఘ అధ్యక్షులు శ్రీ యం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒకే బాట, ఒకే చరిత్ర గల ఆంధ్ర రాజ్యానికి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రక్షణ నివ్వాలన్నారు. విద్యార్థి ప్రదేశ్ తమ ఉద్యమానికి ప్రజానీకపు సహకారాన్ని ఆశ్యర్థించారు. మరి కొందరు విద్యార్థులు ప్రసంగించారు.

రాష్ట్ర శాసన సభ్యులు, శ్రీ అల్లూరి కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణావారు వెనుకపడివున్నట్లు తెలంగాణా వెనక బడిలేదు నిన్నీ, వారు అయిష్టపడుతూంటే, ముందుకు పోతున్నారని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు అనవసరమే బాగా జరిగాయన్నారు. ప్రాంతీయ దృక్పథం విడిచి, సమ దృష్టితో, సక్రమ నిష్పత్తిలో మంత్రి పదవులుగాని, విద్యార్థి ప్రవేశాల గాని, నిర్మాణాత్మక పనులు గాని వుండాలన్నారు.

ఆయన, ప్రజల అభీష్టం వెంట అన్ని త్యాగాలకు సిద్ధంగా వున్నానన్నారు. మనకు తగు రక్షణలు చేకూరేవరకు కార్యశూరులమై వుండాలని చెప్పారు.

శ్రీ యం. యస్. కవర్ధి, పత్రి శేషయ్య ఏరుబండి జియ్యన్న, వేమూరి గోపాలకృష్ణరావు మొదలగు పురప్రముఖులు సభలో పాల్గొన్నారు.

ఆయిదవ ఆంధ్రకిసంఘం అధ్యక్షుడు, ప్రముఖ వీర్ త్యాగి జస్టిస్ పి.పి. హైదరాబాదు సచివాలయంలో వాణ్యమంత్రి తోన, ఇతర ఉన్నతోద్యోగుల తోను సమాలోచనలు జరిపారు.

రాష్ట్రంలో సంఘటనలపై న్యాయ విచారణ జరపాలి

గౌతు లచ్చన్న విజ్ఞప్తి : వెంటనే శాసనసభ సమావేశం ఏర్పాటుకు కూడా సూచన

తెలంగాణా ఆందోళన నేపథ్యంలో ఇటీవల రాష్ట్రంలో జరిగిన అన్ని సంఘటనలపైనా న్యాయవిచారణ జరిపించాలని, ఇటీవల గురించి చర్చించేందుకు వెంటనే శాసనసభ సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న ముఖ్యమంత్రికి ప్రత్యేక లేఖలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ లచ్చన్న తమ లేఖలో ఇలా పేర్కొన్నారు :

"ఒకే రాష్ట్రంలో వుంటూ, ఒకే మాతృ భాష, దాదాపు ఒకే మతానికి చెందిన పౌరులు తాము గతంలో కూడా ఒకే రాష్ట్రానికి చెందిన వారమన్న విషయం మర్చిపోయి, మీ పాలనలో ఒకరి పట్ల ఒకరు ద్వేషభావం పెంచుకోవడం, ఒకరి [illegible] హత్యలు చేసుకోవడం, దొమ్మీలు, [illegible] సంఘటనలు, ఏజీపీ దహనాలవంటి అత్యాచారాలు పాల్పడడం దురదృష్టకరమైన విషయం. ఇలాంటి అమానుష కృత్యాలు లోగడ ఎన్నడూ జరగలేదు, ఇకముందు జరగవు కూడా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాంతి భద్రతలు పరిరక్షించి, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించడంలో తీవ్రంగా విఫలమైనది. సైన్యం సహాయం కోరడమే ఈ విషయాన్ని ఋజువు చేస్తోంది. ప్రస్తుత మంత్రి వర్గం అధికారంలో కొనసాగడానికి నైతికంగా తన హక్కును కోల్పోయింది.

"ప్రస్తుత కోస్తా ఆంధ్ర, రాయలసీమ జిల్లాలు, తెలంగాణా మాజీ నిజాం ప్రభుత్వ కాలంలోనే కాక, కాకతీయ పాలనలో కూడా ఒకే పాలన కింద వుండేవన్న విషయం వాస్తవం. ఆ విధంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రజలు శతాబ్దాలుగా ఒకే గడ్డలు చెందిన వారు, ఒకే భాషకు చెందినవారు, ఒకే సంస్కృతికి చెందినవారు. ఆంధ్ర, తెలంగాణా ప్రజలు రజాకార్లు లత్యాచారాలను ముక్తకంఠంతో ఎదుర్కొని, తాపంతా ఒకే మాట బిడ్డలమన్న భావంతో వ్యవహరించిన విషయం కూడా వాస్తవం. అటువంటి పవిత్రమైన చరిత్ర కలిగి, ఇప్పుడు అదే ప్రజలు ఒకరి పట్ల ఒకరు ద్వేషభావంతో, అమానుషంగా వ్యవహరించడం శోచనీయమైన విషయం. సమగ్రంగా చర్చించవలసిన విషయం.

గతంలోనే కాక, ప్రస్తుతం కూడా అధికారంలో వున్న స్వార్థపరులైన కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాలను కాపాడుకోవేందుకు చేసిన పనులే ప్రస్తుత విద్వేషానికి కారణమా అన్న విషయం కూడా చర్చించడం చాలా అవసరం. శాసనసభలో ఎలాంటి మినహాయింపులు లేకుండా ఈ సమస్యను పరిష్కరించినప్పుడే, అన్ని రకాల అనుమానాలు, పూహలపై ఆధారంగా ఏర్పడిన విద్వేష భావాన్ని తొలగించి ప్రజలలో పరస్పర విశ్వాసం, సౌభాత్రం పునరుద్ధరించడం సాధ్యంకాగలదు. అందుచేత శాసనసభ వెంటనే సమావేశం జరగడం చాలా అవసరమని శాసనసభలోని ప్రతిపక్ష నాయకులంతా అభిప్రాయపడుతున్నారు.

కొన్ని రాజకీయ శక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్న వారు స్పష్టం చేశారు. ఈ 9 కుటుంబాలవారు ఆంధ్రపోలీసు ఎస్పీలేంజి, పోస్టల్ శాఖల ఉద్యోగులు.

కరీంనగర్‌లో డిప్యూటీ చీఫ్ అకౌంటెంటు (విద్యుచ్ఛక్తి శాఖ) కార్యాలయంలోను, జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ కార్యాలయంలోను ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆఫీసులోను, జిల్లా లేబర్ ఆఫీసరు కార్యాలయంలోను, జిల్లా పరిషత్ అసిస్టెంటు ఇంజనీయరు కార్యాలయంలోను ఏర్పాటులు ప్రవేశించి నానా గందరగోళం చేశారని విశదం చేశారు. జిల్లా వైద్యశాఖకారులనే తగులబెట్టారన్నారు. 25 సంవత్సరాలుగా అక్కడ ఉద్యోగం చేస్తూ స్థిరపడాలని ఏర్పాటు చేసుకున్న పోస్టు మాస్టరునే 'మా పని పట్టిస్తాం' అని బెదిరించారని చెప్పారు.

తెలుగులగిరి ఉపాధ్యాయులు

నల్గొండజిల్లా సూర్యాపేటకు 28 మైళ్ళ దూరంలోని తెలుగులగిరిలో 4 గురు ఆంధ్రులు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తాపంతా దెబ్బలు తిన్న వారమేనని చెప్పినా తప్పిపోయేదానికి తమను కొట్టి తమ ప్రేమ ఉంగరాలను కాజేయటమే కాక యిక్కడ దూరి యీజర్తు సామాను దోచి చేయటమే కాక స్త్రీలమీద పున్న నగలనుసైతం దోచేసుకున్నారని వారు కన్నీరు పెట్టుకున్నారు.

ముల్కి, నాన్‌ముల్కీ సమస్య కాదని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వఉద్యోగులు అనే సమస్య కూడా కాదని, ఆంధ్రులైనవారెవరు అక్కడ వుండకూడదు వెంటనే ఖాళీ చేసి పోవాలనేవారు హెచ్చరిస్తున్నారని

(మిగతా 7 వ కాలంలో)

తెలంగాణా నుంచి కొందరు కేంద్ర ఉద్యోగుల వలస

విజయవాడ, ఫిబ్రవరి 5: గత అర్ధరాత్రి నుండి యీ ఉదయం వరకు తెలంగాణాప్రాంతంలోని వివిధ జిల్లాలనుండి యిక్కడికి 300 మందికి పైగా ఆంధ్ర శరణార్థులు వచ్చేశారు. మరో 150 మంది సరాసరి తమ తమ స్వస్థలాలకు వెళ్ళి పోయివుంటారని అంచనా వేయబడింది.

ఈ రోజు యిక్కడికి వచ్చిన వారిలో హైదరాబాదునుండి నిర్యుచ్ఛక్తి శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల కుటుంబాలు కాన్మికుల కుటుంబాలు చాలా వున్నారు. అక్కడ యింకా తమకు రక్షణ లభించటమే లేదని 24 గంటలలో ఖాళీ చేసి వెళ్లకపోతే ప్రాణాలు దక్కవని పదేపదే హెచ్చరికలు చేస్తున్నారని వాపోయారు.

కరీంనగర్ నుండి యీ రోజు యిక్కడికి కేంద్ర ప్రభుత్వోద్యోగుల 9 కుటుంబాలవారు వచ్చారు. తాపంతా దెబ్బలు తిన్న వారమేనని చెప్పినా తప్పిపోయేదానికి తమను కొట్టి తమ ప్రేమ ఉంగరాలను కాజేయటమే కాక యిక్కడ పూరి యీజర్తు సామాను దోచి చేయటమే కాక స్త్రీలమీద వున్న నగలనుసైతం దోచేసుకున్నారని వారు కన్నీరు పెట్టుకున్నారు.

"కేంద్ర సంఘం దర్యాప్తు చేయాలి"

రాష్ట్ర సంఘటనలపై శ్రీ కె. రోశయ్య విజ్ఞప్తి

తెనాలి, ఫిబ్రవరి 5: "ఆంధ్ర—తెలంగాణా విభేదాలు ఏవో క్షణికోద్రేకంతో తలఎత్తినట్టివి కావు. వీటి వెనుక బలమైన అదృశ్య హస్తాలున్నవని ముఖ్యమంత్రిగారు కూడా శంకిస్తున్నారు. అలాంటప్పుడు కేంద్రకమిషన్ దానిని విచారణ ఎందుకు చేయించరాదు" అని శాసన మండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

తెలంగాణాలో ఆంధ్ర ప్రాంతీయులపై జరిగినట్లు చెప్పబడుచున్న అకృత్యాలు హృదయ విదారకంగా వుంటున్నవి. ధైర్యదులు చేస్తే సమోదు చేసుకొన నిరాకరించిన ఉదంతాలు కూడా వింటున్నాము. అన్నిటికంటే ఆశ్చర్యకరమైన విషయం అమాత్యశేఖరులు సైతం ఈ ఆగడాలను సమర్థింప పూనటం!

తెలంగాణాలో ఆంధ్రులపై కానీ, ఆంధ్రలో తెలంగాణా వారిపై గానీ జరిగిన అకృత్యాలు, అత్యాచారాలపై కేంద్ర కమిషన్ అధ్యక్షుడు ముఖ్యమంత్రి విచారణ జరిపించి వాటికి బాధ్యులైన వారినీ, వారి వెనక వున్న వారలను తగు విధంగా శిక్షించేందుకు పూనుకోవాలి. అలాంటి పనికి పూనుకొనకుండా రాష్ట్రం ఏమైనా ప్రజల గతి ఎట్లున్నా తన స్థానానికి మాత్రం ముప్పు రాకుండా చూచుకోవటం విజ్ఞతకాబోదు. అసలు కాంగ్రెస్‌లో కొంత కొంచెం కొనసాగుచున్న పదవుల పంచకం తగాదాలే ఈ అనర్థాలకు మూలకారణమని అపోహ ప్రజలలో లేకపోలేదు అని శ్రీ రోశయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అరాజకవాదుల దౌర్జన్య చర్యలు

శ్రీ రేపాల ఖండన

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 4 ఆకాశవాదులు, అరాజక శక్తులు, అభివృద్ధి నిరోధకులు ఆంధ్ర తెలంగాణా విభేదాన్ని సృష్టించిన అరాచక చర్యలు సాగిస్తున్నారని ఆందోళనాన్ని గుర్తించవలసిందిగా కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శాసనసభ్యులు శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు. అఖిలపక్ష నాయకుల సమావేశం వారి నిర్ణయాలను శాంతి సద్భావాలతో అంగీకరించడం మన కర్తవ్యమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణానుండి ఆంధ్రులను బలాత్కారంగా పంపివేయుట, దుర్దన్య చర్యలకు హింసలకు గురిచేయుట గర్హనీయమని బురద్దుష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర లందరు తమ బాధ్యతను గుర్తించి సమర్థంతో ప్రవర్తించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కొన్ని అసత్యపు పటింపులవల్ల, ఆంధ్రప్రదేశ్ ప్రజలుకోపోద్రిక్తులయిన విషయం నువిదితం అయిన కారణంగా, అమాయకులు, చట్టానికి కట్టుబడే ప్రజానీకానికి వాస్తవమైన సమాచారం అందజేసేందుకు న్యాయ విచారణ జరపడం అనివార్యం, సూచన.

"ఈ పుకార్లు సడలించడం ద్వారా శాంతి భద్రతలను పునరుద్ధరించి, సుస్థిర శాంతి భద్రతల సాధనకు సమిష్టిగా అభిప్రాయం సేకరిస్తాము. కాని ప్రస్తుత పరిస్థితి అదుపులో పెట్టడం, శాంతి భద్రతల పరిస్థితి అదుపులోకి తెచ్చేటట్లు సంతృప్తి చెందడానికి మీరు యత్నిస్తే, అది ఆత్మ వంచన, ప్రజా వంచన అవుతుంది.

"అందువల్ల రాష్ట్రంలో జరిగిన సంఘటనలన్నింటిపైనా న్యాయ విచారణ జరిపించాలని, సంబంధిత ప్రజలలో కోరిన విధంగా సత్వరమే శాసన సభ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష సభ్యులందరి తరఫున నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలోను బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేయరాదు, ఆగిపోవడానికి చేయవద్దని, శాసన సభ్యులు [illegible] ఇచ్చిన బడ్జెట్ సమావేశం వాయిదావేసి ఇబ్బంది, భవిష్యత్తులో అపోహలు బద్దలు పడటంలో వ్యవధి కలుగుతుందని నివారించ వలసిందిగా కోరుతున్నాను."

శ్రీ లచ్చన్న ముఖ్యమంత్రికి తమ వ్రాసిన లేఖను, శాసన సభలోని ప్రతిపక్షాలు సంతకాలు చేసి ప్రజలలో రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, జాతీయాంగ మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు, రాష్ట్ర శాసన సభ సభాపతికి కూడా పంపారు.

పరంగల్లు పెద్ద ములుగు రోడ్డులో జనవరి 28 రాత్రి అగ్నికి ఆహుతి అయిన పాగగులారీ

ఆంధ్ర-తెలంగాణా ఉద్యమాన్ని రాజకీయ వర్గాలకు వదలండి

విద్యార్థులకు మంత్రి రామలింగరాజు విజ్ఞప్తి

నరసాపురం, ఫిబ్రవరి 5: ఆంధ్ర—తెలంగాణా ఉద్యమాన్ని రాజకీయ వర్గాలకు విడిచిపెట్టి విద్యార్థులు తమ అమూల్యమైన కాలాన్ని విద్య నిమిత్తమై వినియోగపర్చవలసిందని నరసాపురం వై. ఎన్. ఎమ్. కళాశాల ఆడిటోరియంలో జరిగిన బహిరంగసభలో మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. కళాశాల విద్యార్థుల ఆధ్వర్యాన జరిగిన యీ సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ గొట్టి పారరామజోగయ్య అధ్యక్షత వహించారు.

మంత్రి మాట్లాడుతూ యిలా అన్నారు: రాష్ట్రంలో దురాశాపరులు, దుర్మార్గదారులు ప్రత్యేక తెలంగాణా కావాలనే ఉద్యమం లేవదీశారు. ముక్కోటి ఆంధ్రులు ఒకే జాతిగా, ఒకే భాషతో విశాలాంధ్ర అవతరణ జరిగింది. తెలంగాణాలో జరుగుతున్న దౌర్జన్యాలు మాకు చాలా బాధకరంగానే వుంటున్నాయి. అటువంటి దుర్మార్గాలను ప్రోత్సహిస్తున్న వారిని, చేస్తున్న వారిని ప్రభుత్వం తప్పక శిక్షిస్తుంది".

విద్యార్థులను గురించి మాట్లాడుతూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, కళాశాలల విద్యార్థులు ఈ ఉద్యమంలో జాపురుస్తున్న సహనానికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆంధ్రలో గల తెలంగాణా వారిపై ఏ విధమైన దుర్మార్గాలు జరుగవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిఫలంగా తెలంగాణాలో గల ఆంధ్రులు మరింత బాధ పడగలరని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో ఆంధ్రులకు ఏ ఒక్కరికీ అన్యాయం జరుగకుండా ప్రభుత్వం అవసరమైన జాగ్రత్తలు తీసికొని రక్షణ యివ్వగలదు. విద్యార్థులు, ప్రజలు చేసిన ముఖ్య సూచనలు ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి అవసరమైన తీర్పుక చట్టం చేయగలదని హామీ యిచ్చారు.

తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా విడిపోరాదని విశాలాంధ్రగానేవుండాలని, తెలంగాణాలో గల ఆంధ్రులకు రక్షణ కల్పించాలని, ఉద్యమాన్ని వెంటనే పరిష్కరించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ పారరామజోగయ్య మాట్లాడారు. శాంతియుతంగా ఉద్యమం సాగిస్తున్న విద్యార్థులను ప్రశంసించారు.

తెలంగాణాలో ఆంధ్రుల పోగొట్టుకున్న ఆస్తులను తెలంగాణా నిధులనుండి గాని, సామూహిక జిల్లాలనాల రూపకంగాగాని ఆంధ్రులకు సరిపోరంగా యిప్పించవలసిందిగా తెలంగాణా రక్షణ మరియు సంవరకు పొడిగించిన మాత్రంలో ఏమి ఐక్యత ఏర్పడబోదని ప్రభుత్వం మరల పునరాలోచన చేయవలసిందని పి. సి. సి. ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ పరకాల శేషావతారం మాట్లాడారు. శాసన సభ్యులు శ్రీయుతులు కె. కనుమేశ్వరరావు, దుద్రరాజు సత్యనారాయణరాజు, దాసరి పెదుమాళ్లు, పోలిపెట్టి శేషావతారం, నయనాల నిజేశ్వరరావు, పురపాలక అధ్యక్షుడు చెరుకూరి లక్ష్మణరావు, అడ్వకేట్ పోలిపెట్టి సత్యనారాయణ కళాశాల విద్యార్థులు పోలిపెట్టి సూర్యనారాయణరావు, నల్లం శంకరరావు ఉపన్యసించారు.

తెలంగాణా ప్రాంతం జనగాంనుండి వచ్చిన మల్లేశ్వరరావు అనే శరణార్థి తమ అనుభవాలను హృదయవిదారకంగా తెలియజేశారు. శరణార్థులు తమ విజ్ఞప్తులను సబ్ కలెక్టరుకు అందజేశారు. తమిళనాడుముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై మరణంవల్ల తెలంగాణా గూండాల అమానుష చర్యలకు బలియైన డిప్యూటీ సర్వేయరు శ్రీ రంగనాథరావు గారల మరణం పట్ల సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.

శ్రీ నల్ల శంకరరావు వందన సమర్పణచేశారు.

(వెనుక కాలం తరువాయి)

స్థలాలకి తీసుకునిపోయి కొంతమందిని కాపలా పెట్టి మిగతావారు తమతల గొరిగించటానికి బంగళావారికోసం పోయారట. అయితే యీ లోపుగా బస్సు డ్రయివరు అధికారులకు పోను చేయటం కొంతమంది గ్రామ పెద్దలు కూడా కలుగచేసుకోవడం మూలంగా వారు సురక్షితంగా ప్రయాణంచేసి యిక్కడికి రాగలిగారట. ఈ సందర్భంలో వారు నవాబుపేట గ్రామ పెద్దలను ప్రశంసించి వారికి తమ కృతజ్ఞత ప్రకటించారు.

గోదావరి జిల్లా విద్యార్థుల నిర్ణయం

కాకినాడ, ఫిబ్రవరి 5: ఈ నెల 2 వ తేదీన తూర్పు గోదావరిజిల్లా విద్యార్థుల రాజమండ్రిలో సమావేశమై తమ కోర్కెలు నెరవేరేవరకు ఉద్యమం కొనసాగించడానికి నిర్ణయించుకున్నట్లుగా కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ పాచ్. రాజ్యేశ్వరరావు తెలియజేశారు. కాకినాడవిద్యార్థుల సంయుక్త కార్యాచరణ సంఘం తెలంగాణా నుంచి వచ్చిన ఆంధ్రులకు సహాయం చేయడానికి చందాలు వసూలు చేస్తున్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రిలే ఉపవాసములు కొనసాగిస్తున్నారు.

రామచంద్రపురం శాసన సభ్యుని విజ్ఞప్తి

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం నియోజక వర్గం శాసన సభ్యులు శ్రీ సన్నా వీరరాజు ఒక ప్రకటన చేస్తూ "సుమారు 40 సంవత్సరములు ఎంతో కృషి చేసి, దేశం మొత్తం మీద మొట్ట మొదటి భాషా రాష్ట్రం ఏర్పాటు చేసుకొన్న మనం, మన ఆదర్శాన్ని ప్రక్కన పెట్టి సంకుచితభావాలతో కించపరచుకొంటున్నామేమో అనిపిస్తుంది. మన కష్ట నష్టాలను సమీక్షించుకొనుటకు కృషి చేయవలసినది"గా విజ్ఞప్తిగా చేస్తూ, తన నియోజకవర్గంలో ఉద్యమ ఉధృతత తగ్గి, ప్రశాంత పరిస్థితులు ఏర్పడుటకు తోడ్పడిన విద్యార్థులకు, తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కాకినాడ న్యాయవాదుల తీర్మానం

కాకినాడ న్యాయవాది సంఘం వారు వీక్షగ్రీవంగా ఒక తీర్మానం చేస్తూ, ప్రజాభిప్రాయానికి అనుకూలంగా స్థానిక శాసన సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపరచుటకు ఒత్తిడి తీసుకురావాలని, అఖిలపక్ష సమావేశంలో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందాన్ని ఉల్లంఘించి వచ్చిన జి. ఒ. సు రద్దు చేయాలని, దానివలన ఆంధ్రప్రదేశ్‌లో శాంతికి భంగం వాటిల్లుతోందని, మరియు ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్గం గద్దెదిగాలని, మధ్యస్థ ఎన్నికలు జరిపి, ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్దుటకు నూతన నాయకత్వానికి అవకాశం ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

భీమడోలు ప్రాంతీయ చెఱకు ఉత్పత్తిదారుల సమావేశం

ఏలూరు కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి జూబిలీహాలులో 12-2-6 న సా॥ 3 గం॥ లకు

శ్రీ కె. సుబ్రహ్మణ్యం I. A. S. (జిల్లా కలెక్టరు) గారిచే షేరు ధన సేకరణ ప్రారంభోత్సవం !

భీమడోలులో స్థాపించదలచిన కోపరేటివ్ పంచదార మిల్లుకు లైసెన్సు ఇవ్వవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం వారు కేంద్ర ప్రభుత్వమునకు ది 31—1—69 న శిఫార్సు చేస్తూ, షేరు ధనం కూడా వెంటనే సేకరించవలసిందిగా 4—2—69 న మనకు వ్రాసియున్నారు

ఎకరములకి కట్టవలసిన రు.1000.—ల షేరు ధనంలో వెంటనే రు 200/—లు కట్టవలసి యున్నది.

మిగిలిన మొత్తం 4 మాసములలో కట్టవలసిన 7 వేలు ఎకరములకు మాత్రమే షేరుధనం స్వీకరించబడును

గనుక రైతులు పై సమావేశమునకు షేరు ధనంతో హాజరు కాగోరుచున్నాను.

కొమ్మారెడ్డి సూర్యనారాయణ, M. P.
చీఫ్ ప్రమోటర్ & వర్కింగ్ కార్యదర్శి
ది వెస్ట్ గోదావరి కోపరేటివ్ షుగర్స్ లిమిటెడ్

ఏలూరు,
5—2—69

గమనిక : జిల్లాలో గొట్టపు బావులు కావలసినవారి కూడ ఈ సమావేశమునకు తప్పక హాజరు కావలసినది.

సియట్ టైరు ఉంటే ఎంత బరువు అయితేనేం ?
పగలు రాత్రి అనకుండా
పరుగెత్తే తుఫాన్ మెయిల్.